నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-ములుగు

మంగళవారం అక్టోబర్ 29, 2024

ఉమ్మడి వరంగల్‌లో అడిషనల్ కలెక్టర్లు, డిఆర్ఓ, ఆర్డీవోల బదిలీలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లను బదిలీచేస్తూ సిసిఎల్ఎ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా పలు జిల్లాల్లో అడిషనల్ కలెక్టర్లు, డిఆర్ఓలు, ఆర్డీవోలు బదిలీ అయ్యారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలు జిల్లాల అడిషనల్ కలెక్టర్లు (రెవెన్యూ), డిఆర్ఓలు, ఆర్‌డిఓలు ఈ బదిలీల్లో వున్నారు.

సమాజానికి వయో వృద్ధులు అమూల్యమైన సంపద

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

నవతెలంగాణ-వరంగల్

వయో వృద్ధులు సమాజానికి అమూల్యమైన సంపదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన వయో వృద్ధుల సంక్షేమ చట్టం 2007, నిబంధనలు 2011పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వయోవృద్ధుల అభ్యున్నతికి, వారి సమస్యల పరిష్కారానికి పలు సూచనలు చేస్తూ జిల్లాలో వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం సమర్ధ అమలుకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. 2007లో ప్రభుత్వం వయోవృద్ధుల సంరక్షణకు చట్టం అమల్లోకి తీసుకువచ్చిందని కలెక్టర్ తెలిపారు. వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టంపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ అన్నారు. సీనియర్ సిటిజన్స్, తమ హక్కు లపై అవగాహన కల్గి ఉండేలా సీనియర్ సిటిజన్స్ చట్టంపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. వద్ధాప్యంలో తల్లిదండ్రుల బాధ్యత పిల్లలపై ఉందన్నారు. ఏదైనా సమస్యలు వస్తే టోల్ ఫ్రీ నంబర్ 14567ను సంప్రదించాలని సూచించారు. సీనియర్ సిటిజన్స్ చట్టంపై వచ్చే కేసులను సకాలంలో డిస్పోస్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా హెల్ప్ ఏజ్ ఇండియా రాష్ట్ర సమన్వయకర్త శ్యామ్ చట్టం, భిన్నమైన వృద్ధుల సమస్యలను సెక్షన్స్ ప్రకారం అమలుపై పూర్తి అవగాహన కల్పించి, సందేహాలను నివత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ కష్ణవేణి , జడ్పీ సీఈఓ రాంరెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజమణి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ స్థాయి సదస్సుకు 'బొమ్మినేని'

నవతెలంగాణ-కాశిబుగ్గ

పత్తి పంట సాగుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సోమవారం ఒరిస్సా రాష్ట్రంలో నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సుకు తెలంగాణ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఫార్మర్ ఎంపవర్మెంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో పత్తి పంట సాగు, పెంపుదల, కొనుగోళ్ల క్రమబద్ధీకరణ, కాటన్ టెక్నాలజీ పరిశ్రమల అభివృద్ధి కోసం సోమవారం ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ కృషి భవన్ ఆడిటోరియంలో జరిగిన సదస్సుకు ఒరిస్సా ప్రభుత్వ ఆహ్వానం మేరకు హాజరైనట్లు తెలిపారు. పత్తి నాణ్యత ప్రమాణాల విషయంలో అనుసరించాల్సిన పద్ధతులు, కొనుగోళ్లలో అనుసరించాల్సిన విధానాలు, నూతన సాంకేతికతతో పత్తి పంటను వ్యాల్యూ ఆడిషన్ చేసేందుకు అనుసరించాల్సిన పద్ధతులు తదితర విషయాలపై తమ విలువైన అనుభవాలను వక్తలు వివరించినట్లు తెలిపారు. రైతులకు ఎంతో ఉపయోగకరమైన సదస్సును నిర్వహించిన ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వానికి రవీందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



పట్టా హక్కుల సాధన కోసం రైతులు సన్నద్ధం కావాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

పట్టా హక్కుల సాధన కోసం రైతులు సన్నద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని పాపయ్యపేటలో సీపీఐ(ఎం) మహాసభను బిల్లా భూపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈసంపెల్లి బాబు, మండల శాఖ కార్యదర్శి నమిండ్ల స్వామి, పర్వతగిరి మండల శాఖ బాధ్యులు యాకూబ్, మండల శాఖ కార్యవర్గ సభ్యురాలు మొగులోజు శారద, భూక్య సమ్మయ్య నాయక్, ఉప్పరపల్లి గ్రామ శాఖ కార్యదర్శి పరికి మధుకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పాపయ్యపేటలోని సర్వే నెంబర్ నుండి 133/127 , 132/2 లో గల భూములపై రైతులు పట్టా హక్కుల కోసం ఇబ్బందులు పడుతున్నారని, సుద్దరేవుల కట్ట వద్ద రాకపోకల సౌకర్యం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, అక్కడ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి రైతులకు సౌకర్యం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రుణమాఫీ ఇప్పటివరకు పూర్తి స్థాయిలో జరగలేదని, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం అవలంబించడం లేదని, వాటికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తామన్నారు. జాతీయ అంతర్జాతీయ విధానంలో మతోన్మాదానికి కేంద్ర ప్రభుత్వం దష్టి సారించిందని, వాటిని ఖండించాలన్నారు. అనంతరం గ్రామ మహాసభలో నూతన కార్యదర్శిగా మల్లీ అబ్బదాసి అశోక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలి

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతి పై సోమవారం ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్‌హాల్‌లో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాటాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనపై ప్రత్యేక శ్రద్ద వహించి నిర్దేశించిన రోజు వారి లక్ష్యాలకు అనుగుణంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన జరగాలని, టీపీఎస్‌లు వారి పరిధిలోని వార్డు అధికారులకు ఆయా వార్డుల వారిగా విభజన చేసి దరఖాస్తులను అందజేసి రోజు వారీ దరఖాస్తుల పరిశీలన లక్ష్యాలను చేరుకునేలా చూడాలని కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర రాజయ్య,సీఎంహెచ్ఓ డాక్టర్ రాజిరెడ్డి, హెచ్ఓ రమేష్, బయలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం, ఇన్చార్జి సిపి రవీంద్ర, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు .



బానోత్ రీతిక్‌ను అభినందించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్ దూపతండాకు చెందిన బానోత్ రీతిక్ ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును వారు ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే బానోత్ రితిక్‌కు వైద్య విద్య పరికరాలను అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం విద్యార్థుల తల్లితండ్రులను అభినందించి ఎంబీబీఎస్ విద్య పూర్తయ్యే వరకు ఏ అవసరం ఉన్న సాయం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్, దూపతండ బూత్ కన్వీనర్ మోహన్‌నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు తిరుపతినాయక్, నాయకులు పూల్‌సింగ్ పాల్గొన్నారు.



నల్లబెల్లిలో గంజాయి పట్టివేత..

నవతెలంగాణ-నల్లబెల్లి

అక్రమంగా గంజాయి తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. నల్లబెల్లి ఎస్సై టీ. ప్రశాంత్ బాబు కథనం ప్రకారం.. సోమవారం అతని సిబ్బంది, పీ. ప్రభాకర్, వేణు, రమేష్, సురేష్‌లను తీసుకొని పోలీస్ స్టేషన్ నుండి బయలుదేరి నల్లబెల్లిలో పెట్రోలింగ్ చేసుకొని రుద్రగూడెం గ్రామ కాకతీయ బ్రిలియంట్ స్కూల్ సమీపంలో జాతీయ రహదారిపై వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఉదయం 10 గంటలకు ఒక తెలుపు రంగు కారు వచ్చి పోలీస్ వాహనం చూసి దూరంగా నిలిపివేశారు. ఆ వాహన డ్రైవర్ దిగి పారిపోయే ప్రయత్నం చేశారు. అనుమానం వచ్చి పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. విచారణ చేసి కారును తనిఖీ చేశారు. కారు వెనుక డిక్కీలో పసుపు రంగు గల ప్యాకింగ్ టేపుతో చుట్టబడి ఉన్న ప్యాకెట్లు ఉన్నాయని గుర్తించారు. వెనుక ఉన్న వ్యక్తిని అవి ప్రశ్నించారు. అందులో ఎండు గంజాయి అని చెప్పాడు. వెంటనే అతన్ని అదుపులోకి తీసుకొని విచారణ చేశారు. నిందితులు మనతోష్‌దే, చంద్రదే అనే ఒరిస్సా రాష్ట్రానికి చెందినవారు కాగా టాటా ఇండిగో కారు, ఫోన్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



మహిళా సంఘాల్లో కమీషన్ల మోత

ఏ రుణం తీసుకున్నాకమిషన్ ఇవ్వాల్సిందే
ప్రశ్నిస్తే గ్రూప్ నుంచి తీసేస్తామని బెదిరింపులు
అనుయాయులనే గ్రూపు లీడర్లుగా ఎంపిక
ఇతర ప్రాంతాల్లో ఉన్నా.. విదేశాల్లో ఉన్న రుణం పొందవచ్చు
వీవోఏల నిర్వాకంపై మహిళా సంఘ సభ్యుల ఆందోళన



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని 18 గ్రామ పంచాయతీల పరిధిలో సమాఖ్య 31 గ్రామ సంఘాలు (విఓ)ఉండగా మండల వ్యాప్తంగా 731 స్వయం సహాయ సంఘాలు (సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్) ఉండగా 7506 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. వీటి ఆర్గనైజేషన్ చేయడానికి 31 మంది విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ (వివోఏ)లు, ముగ్గురు సీసీలు , ఒక అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్‌లు ఉన్నారు. కాగా మిగతా వారిలో ఒకరు అకౌంటెంట్, మరొకరు కంప్యూటర్ ఆపరేటర్, మరొకరు అటెండర్ విధులు నిర్వర్తిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో ఒక్కొక్క వివోఏ సుమారు 30మహిళా సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మహిళా సంఘాల సభ్యులు అత్యధికంగా అక్షరాస్యత లేకపోవడం వల్ల వీవోఏలు ఆడింది ఆట... పాడింది పాటగా సాగుతోందని, ఏ రుణం తీసుకున్నా వెయ్యికి కొంత కమీషన్ ముట్ట చెప్పాల్సిందేనని మహిళా సంఘాల సభ్యులు వాపోతున్నారు. ఎవరైనా ఎదురు తిరిగి మాట్లా డితే వారిని గ్రూపు నుంచి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. కొంతమంది గ్రూపు నుంచి కూడా తీసేస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. తీసేసిన వారికి రుణం ఉన్న ప్పటికి గ్రూపు నుంచి తీసే యించి నెలవారీగా రుణం వాయిదాలు కట్టించుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వారి స్థానంలో డబ్బులు తీసుకుని మరొకరిని సభ్యులుగా చేర్చుకుంటున్నారు.కొన్ని గ్రామాల్లో సుమారు పది లక్షల రుణం ఇచ్చినట్లయితే కొన్ని గ్రామాల్లో రూ.6వేలు మరికొన్ని గ్రామాల్లో రుణ పరిమితిని బట్టి రూ.10 నుండి రూ15వేలు కమీషన్ల రూపంలో తీసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. రుణం రావాలంటే అధికారులకు మామూళ్లు ఇవ్వాల్సి ఉంటుందని వీవోఏలు సమాధాన మివ్వడం గమనార్హం. వీవోఏలకు నచ్చిన వారినే గ్రూపు లీడర్లుగా పెట్టుకుని అడ్డూఅదుపు లేకుండా కమీషన్లు దండుకుంటున్నారని పలు మహిళా సంఘాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్రూపుకు రుణం ఇవ్వాలంటే సభ్యుల్లో ఒకరిద్దరూ దూర ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో విదేశాల్లో ఉన్నా సరే వారి ఫోటోలు మార్ఫింగ్ చేసి సంత కాలు ఫోర్జరీ చేసి మరి రుణాలు ఎత్తు కున్న సందర్భాలు ఉన్నాయని సభ్యులు తెలుపుతున్నారు. అసలు ఏ రుణం ఎంత ఇస్తున్నారు, ప్రతి నెల ఎంత చెల్లించాలి అనే వివరాలు కూడా చెప్పరని, ఒకసారి రుణం పూర్తయిందని, మరి రెండు నెలల తర్వాత మరొక నెల వాయిదా చెల్లించాలని వసూలు చేసిన సందర్భాలు ఉన్నాయని చెబుతున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన రుణాలు వేరువేరుగా వస్తున్నాయని, వాటిని వివరించాల్సిన వివోఏలు వివరించకుండా డబ్బులు అవసరం లేని వారి రుణాలు వారే ఎత్తుకొని ఇతర వ్యాపారాలు చేసుకుంటున్న సందర్భాలు కూడా ఉన్నాయని కొందరు నట్టేట ముంచితే లబోదిబోమటూ ఇప్పటికీ నెల నెల వాయిదాలు చెల్లిస్తున్నామని పలువురు మహిళా సంఘాల సభ్యులు పేర్కొంటున్నారు. గతంలో మైనర్లను కూడా సంఘాలను సభ్యులుగా చేర్చుకుని వారి పేరు మీద రుణాలు పొంది గొడవలు అయి డిఆర్‌డిఏ కార్యాలయం వరకు వెళ్లిన సందర్భాలు ఉన్నాయని అంటున్నారు. ఈ విషయమై డిఆర్డిఏ జిల్లా అధికారి సంపత్‌రావును 'నవతెలంగాణ' సంప్రదించగా కచ్చితమైన సమాచారం, ఆధారం ఉంటే తప్పకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. గతంలో అధికారులు విచారణకు వెళితే వారిలో వారే కాంప్రమైజ్ కావడం వల్ల సంబంధిత వివోఏలపై చర్యలు చేపట్ట లేకపోయామని అన్నారు. ఎవరైనా స్పష్టమైన సమాచారంతో వస్తే విచారించి చర్యలు చేపడతామని అన్నారు.

ఆధారాలతో దొరికితే చర్యలు తప్పవు



ఈ విషయం అక్కడక్కడ అప్పుడప్పుడు అనుకుంటున్నారు. కానీ మా వరకు స్పష్టత రావడం లేదు. ఒకటి రెండు సార్లు వచ్చిన మేము విచారణకు వెళ్లేసరికి నిలబడడం లేదు. ఇప్పటికైనా మాకు అన్యాయం జరిగిందని మహిళ సంఘాల సభ్యులు వస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం. ధైర్యంగా కార్యాలయానికి వచ్చి గాని ఫోన్ ద్వారా గాని వారికి జరిగిన అన్యాయాన్ని వివరించవచ్చు. న్యాయం జరిగేలా చూస్తాం.

ఏపీఎం నాగేశ్వరరావు

మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలి



మహిళా సంఘాల మహిళల ఆర్థిక అభివద్ధికి సమాఖ్య సిబ్బంది తోడ్పాటు అందించాలి. కానీ వారి అమాయకత్వాన్ని అక్షరాస్యతను ఆసరా చేసుకుని ఆర్థిక దోపిడీ చేయడం సమంజసం కాదు. అధికారులు కౌన్సిలింగ్ సమావేశాల ద్వారా అవగాహన కల్పించి, సంఘటనలు ప్రనవరావతం కాకుండా చూసుకోవాలి, తప్పు చేసిన వారిపై శిక్ష అమలు జరిగితే ఇకముందు అలాంటివి చేయడానికి మిగతావారు భయపడతారు. విచారణ జరిపి వాస్తవం అయితే చర్యలు చేపట్టాలి. అందరూ ఒక కుటుంబంలా మసలుకోవాలి, అసమానతలు రాకుండా చూసుకోవాలి.

మంచాల కవిత (ఐద్వా ములుగు జిల్లా ఉపాధ్యక్షురాలు)

తాగునీరు కోసం తండ్లాట

రోడ్డెక్కిన కేసీఆర్ కాలనీ ప్రజలు
- జాతీయ రహదారిపై ఖాళీ బిందెలతో రాస్తారోకో

నవతెలంగాణ-రాయపర్తి



గుక్కెడు తాగు నీళ్ల కోసం మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డెక్కి రాస్తారోకో నిర్వహించిన సంఘటన సోమవారం మండల కేంద్ర శివారులోని కేసిఆర్ కాలనీలో చోటు చేసుకుంది. మండల కేంద్ర పరిధిలోని కేసీఆర్ కాలనీకి గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ జలాల సరఫరా నిలిచిపోయిందని, తాము గత కొంతకాలంగా తాగునీటి కోసం తండ్లాడుతుంటే గ్రామపంచాయతీ ఉద్యోగులు కూడా తమ ఆవేదనను అర్థం చేసుకోకుండా వినోదం చూసినట్లుగా వ్యవహరిస్తున్నారని బాధపడుతున్నారు. గ్రామ పంచాయతీ వారు ఎంతకు పట్టించుకోక పోవడంతో ఏం చేయాలో తోచక ఖాళీ బిందెలతో వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించినట్లు తెలిపారు. కేసిఆర్ కాలనీవాసులకు తాగునీరు సరఫరా చేయాలని తాము గ్రామపంచాయతీ ఉద్యోగులు, సిబ్బందికి ఎన్నిమార్లు మొరపెట్టుకున్నా పట్టించు కోవడం లేదని ఆరోపించారు. వెంటనే తమ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో కాలనీవాసులంతా కలిసి కట్టుగా జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు వివరించారు. ఆందోళనలో కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య

నవతెలంగాణ నర్సంపేట



సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య అన్నారు. సోమవారం ఐఎంఏ హాల్‌లో పట్టణ మహాసభలు పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా రంగయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటాలు చేపట్టాలన్నారు. కేంద్రంలోని మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల నడుమ కులాలు, మతాలతో చీలిక తీసుకువచ్చి విద్వేషాలు రెచ్చగొడుతుందన్నారు. ప్రజాస్వామిక హక్కులు కాలరాసి నియంతృత్వ పాలన సాగిస్తున్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ పాలనలో మతోన్మాదం విపరీతంగా పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి ఏం తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బీజేపీ నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. హిందువుల పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువులపై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బీజేపీ నేతలు ఉన్నారని దుయ్యబట్టారు. నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడింది అని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకి రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజల జీవితాలతో ఆటలు ఆడుతున్నారన్నారు. మరో వైపు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీలను అమలు చేయడంలో మీనమేషాలు లెక్కిస్తుందని, ప్రధానంగా రైతు రుణమాఫీ అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. హామీల అమలుకై ప్రజా పోరాటాలు చేపట్టాలని సూచించారు. మహాసభలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, భూక్య సమ్మయ్య, కొరబోయిన కుమారస్వామి, పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభ్యులు కందికొండ రాజు, శాఖ కార్యదర్శులు ఎండి ఫరిదా, బిట్ర స్వప్న, వజ్జంతి విజయ ఇప్పు సతీష్, కలకోట అనిల్ ఉదయగిరి నాగమణి విలియం కేరి, హన్మకొండ సంజీవ, మోలుగురి రాజు, దాసరి నరేష్ గణిపాక ఇంద్ర, బి లక్ష్మి, పార్టి సభ్యులు పాల్గొన్నారు.

ఉమ్మడి వరంగల్‌లో అడిషనల్ కలెక్టర్లు, డిఆర్ఓ, ఆర్డీవోల బదిలీలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లను బదిలీచేస్తూ సిసిఎల్ఎ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా పలు జిల్లాల్లో అడిషనల్ కలెక్టర్లు, డిఆరఓలు, ఆర్డీవోలు బదిలీ అయ్యారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలు జిల్లాల అడిషనల్ కలెక్టర్లు (రెవెన్యూ), డిఆర్ఓలు, ఆర్‌డిఓలు ఈ బదిలీల్లో వున్నారు.

అధికారి పేరు	క్యాడర్	ప్రస్తుత పోస్టు	బదిలీ అయిన పోస్టు
1. కె. మహేందర్‌జీ	స్పెషల్ డిప్యూటీ కలెక్టర్	అడిషనల్ కలెక్టర్ ములుగు	అడిషనల్ కలెక్టర్ మహబూబాబాద్
2. పి. అశోక్‌కుమార్	స్పె.డి.కలెక్టర్	అ.కలెక్టర్ నారాయణపేట	భూపాలపల్లి
3. ఎం. దేవిడ్	స్పె.డి.కలెక్టర్	అ.కలెక్టర్ మహబూబాబాద్	ములుగు
4. ఎం. విజయలక్ష్మీ	స్పె.డి.కలెక్టర్	సెక్రటరీ, జిడబ్ల్యుఎంసి వరంగల్	డిఆర్ఓ, వరంగల్
5. డి. వెంకటమాధవరావు	స్పె.డి.కలెక్టర్	ఆర్డీఓ, షాద్‌నగర్	డిఆర్ఓ, మహబాద్
6. కె. శ్రీనివాస్	స్పె.డి.కలెక్టర్	డిఆర్ఓ వరంగల్	ఎస్‌డిసి, యుఎల్‌సి, రంగారెడ్డి
7. రాథోడ్ రమేష్	డిప్యూటీ కలెక్టర్	వెయిటింగ్	ఆర్‌డిఓ, హన్మకొండ
8. ఎన్. వెంకటేశ్	డిప్యూటీ కలెక్టర్	ఆర్‌డిఓ, హన్మకొండ	ఆర్‌డిఓ, ములుగు
9. కె. గోపిరామ్	డిప్యూటీ కలెక్టర్	ఎస్‌డిసి, యుఎల్‌సి రంగారెడ్డి	ఆర్‌డిఓ, జనగామ
10.పి. ఉమారాణి	డిప్యూటీ కలెక్టర్	సివిల్ సప్లయిస్	ఆర్‌డిఓ, నర్సంపేట
11. కె. సత్యపాల్‌రెడ్డి	డిప్యూటీ కలెక్టర్	ఆర్‌డిఓ, ములుగు	ఆర్‌డిఓ, వరంగల్
12. గుంటిపల్లి గణేష్	డిప్యూటీ కలెక్టర్	ఆర్‌డిఓ, ఖమ్మం	ఆర్‌డిఓ, తొర్రూరు
13. కె. శంకర్‌కుమార్	డిప్యూటీ కలెక్టర్	పిఎ, స్పెషల్ కలెక్టర్ హన్మకొండ	ఎస్‌డిసి, ఎల్ ఎ ఇండస్ట్రీస్
14. డి. కొమురయ్య	డిప్యూటీ కలెక్టర్	ఆర్‌డిఓ, జనగామ	సివిల్ సప్లయిస్, హన్మకొండ
15. కె. క్రిష్ణవేణి	డిప్యూటీ కలెక్టర్	ఆర్‌డిఓ, నర్సంపేట	ఎస్‌డిసి, ఎల్‌ఎ కుడా
16. ఎల్. అలివేలు	డిప్యూటీ కలెక్టర్	ఆర్‌డిఓ, మహబాద్	జిడబ్ల్యుఎంసి వరంగల్

అసైన్డ్ భూమి అక్రమ పట్టాను రద్దు చేయాలి

సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-ములుగు

అసైన్డ్ భూమి అక్రమ పట్టాను రద్దు చేయాలని సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాటాడుతూ వెంకటాపురం మండలం జవహర్ నగర్ గ్రామానికి చెందిన పేద రైతులు 8మంది సర్వేనెంబర్ 368 /29 ,368/25 , 362/32 , పలు సర్వే నెంబర్లలో 322 /1 ,32 2/2, 323/1,873 / ఆలో 26 ఎకరాల 34గుంటలు భూమిని ఎనిమిది మంది రైతులు పదేండ్లుగా కాస్తు చేస్తున్నారని, ఆ భూమిని ములుగు మండలం పాల్‌సాబ్‌పెల్లి గ్రామానికి చెందిన పత్తి కోటేశ్వరరావు, కుటుంబ సభ్యులు వారి బంధుమిత్రులు అక్రమంగా అసైన్డ్ పట్టా తీసుకొని రైతుబంధు పొందుతూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని ఆరోపించారు. జవహర్‌నగర్ గ్రామానికి చెందిన పేద రైతులను గత సంవత్సరం నుండి ఇబ్బంది పెడుతున్నాడని, వెంటనే ప్రభుత్వంపై అసైన్డ్ పట్టాలను పరిశీలించి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జవహర్ నగర్ గ్రామానికి చెందిన పేద రైతులకు ముఖ మీద పరిశీలించి ,పేద రైతులకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రత్నం రాజేందర్, జిల్లా కమిటీ సభ్యుడు ఎండి గపూర్‌పాష, రత్నం ప్రవీణ్, జవహర్‌నగర్ రైతులు నాగవెల్లి సత్యనారాయణ, పిట్టల తిరుపతి, బెజ్జంకి సాంబరాజు, సరసాని రమాదేవి, రవీందర్, మోహన్, గూడూరు సదాశివరెడ్డి, బానోతు వీరయ్య పాల్గొన్నారు.



జాతీయస్థాయి విద్యా సదస్సుకు 'డాక్టర్ కందాల' ఎంపిక

నవతెలంగాణ-ములుగు


మండలంలోని అబ్బాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న డాక్టర్ కందాల రామయ్య 'ఆధునిక మేధోప్రకతి పరిమాణంలో భారతీయ జ్ఞాన వ్యవస్థల మూలాలను పునరుద్ధరణ, వివరణ' అనే జాతీయ సదస్సుకు ఎంపికయ్యారు. ఈ సదస్సు అక్టోబర్ 28 నుండి 30వరకు ఉస్మానియా విశ్వ విద్యాలయం (ఓయూ) విద్యా విభాగం, పిజీఆర్ ఆర్సీడీఈ, ఓయూ, ఈఎంఆర్‌సీ, ఓయూ సంయుక్తంగా నిర్వహించనున్నారు. డాక్టర్ రామయ్య తన పరిశోధనా పత్రాన్ని 'భావోద్వేగ ప్రజ్ఞ-వ్యక్తిగత అభివృద్ధికి భగవద్గీత ఒక మూలాధారం' అనే శీర్షికతో అక్టోబర్ 30న చివరి రోజు సదస్సులో ప్రదర్శించనున్నారు. ఈ పత్రం భగవద్గీతలోని ప్రాచీన జ్ఞానాన్ని ఆధునిక మానసిక శాస్త్ర సిద్ధాంతాలతో అనుసంధానించడానికి ప్రయత్నిస్తుంది, భావోద్వేగ ప్రజ్ఞ, మన వ్యక్తిగత అభివృద్ధి అన్వయాననికి ఉన్న సంబంధాన్ని వివరిస్తుందని తెలిపారు. ఈ సంధర్భంగా ములుగు జిల్లా విద్యా అధికారి జి. పాణిని, కాకతీయ యూనిర్సిటీ మనోవిజ్ఞాన శాస్త్ర అధిపతి ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ పారిపల్లి శంకర్, పధానోపాధ్యాయులు జి భాస్కర్, జెడ్‌పిహెచ్ఎస్ అబ్బాపూర్ అధ్యాపకులు డాక్టర్ కందాల రామయ్యకు హదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



23చెరువులకు సబ్సిడీపై చేప పిల్లల పంపిణీ

నవ తెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని 23చెరువులకు 100శాతం సబ్సిడీపై చేప పిల్లలను పంపిణీ చేసినట్లు ములుగు జిల్లా మత్స్య సహకార సంఘాల ఉపాధ్యక్షుడు పులుగుజ్జు వెంకన్న తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో చేప పిల్లల పంపిణీ సందర్భంగా వెంకన్న మాట్లా డుతూ మూడు సొసైటీలకు రెండు జీపీలకు కలిపి 23చెరువులకు 1,22,850చేప పిల్లలను పంపిణీ చేసినట్లు తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి సొసైటీల ఖాతాల్లో నేరుగా చేప పిల్లలను ఖరీదు చేసేలా ఎకౌంట్లో అమౌంట్ జమ చేయనున్నట్లు ఆదిశగా ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు. ఈ విధానం వల్ల సకాలంలో లబ్ధిదారులు చేప పిల్లలను ఖరీదు చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్ రమేష్, ఫిషరీస్ ఫీల్డ్ అసిస్టెంట్లు మౌనిక, నిహారిక, సిబ్బంది బి కష్ణ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ 2
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
మంగళవారం అక్టోబర్ 29, 2024



నియోజకవర్గ పాస్టర్స్ ఐక్యవేదిక

పాల్గొన్న ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

నవతెలంగాణ -ఐనవోలు

మండల పరిధిలోని పున్నేల్ గ్రామ సమీపంలోని మిషన్ ఇండియా క్యాంపస్‌లో వర్ధన్నపేట నియోజకవర్గ క్రిస్టిన్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ పాస్టర్స్ ఐక్యవేదిక కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని మాట్లాడారు. పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ సభ్యుల కోరిన విధంగా ఆయా మండలాల్లో చర్చిలకు సిడిఎఫ్ నిధుల నుంచి నిధులు కేటాయించి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో దైవజనులు మాజీ ఐపీఎస్ అధికారి కూచిపూడి బాబురావు, అధ్యక్షులు అశోక్ పాల్, జనరల్ సెక్రెటరీ రవి పాల్ కోశాధికారి మార్క్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ :

మండల పరిధి నందనం గ్రామానికి చెందిన దోనికేన కృష్ణమూర్తి అనారోగ్యంతో మృతిచెందాడు. సోమవారం బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే నాగరాజు పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన పిట్టల సాయిలు ఇటీవల మరణించగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ జేటబోయిన రాజు, పార్టీ గ్రామ అధ్యక్షుడు బండి సంపత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



గురుకుల భవనాన్ని మార్చాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-సుబేదారి

శిథిలావస్థలో ఉన్న గురుకుల భవనాన్ని ఇతర భవన్ లోకి మార్చాలని, లేదంటే సొంత భవనాన్ని నిర్మించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి కోరారు. సోమవారం హనుమకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. హంటర్ రోడ్ లో నిర్వహించబడుతున్న గురుకుల డిగ్రీ కాలేజ్ అద్దె భవనం చాలా ఏళ్ల క్రితం నిర్మించిందన్నారు. దీంతో భవనం పెచ్చులు ఊడి విద్యార్థినిలపై పడడంతో గాయాల పాలయ్యారని అన్నారు. గతంలో సెక్రటరీ భవనం మార్చాలని చెప్పినా పట్టించుకోవట్లేదన్నారు. ఏటా వర్షాకాలంలో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పర్మినెంట్ లెక్చరర్స్ ఉన్న, ల్యాబ్స్ నిర్వహించడం లేదని, దీంతో విద్యార్థినిలు నష్టపోతున్నారని తెలిపారు.ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.



కళాకారుల విగ్రహాలు ఏర్పాటు చేయాలి

విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హనుమకొండ జిల్లా బాలసముద్రంలో ప్రభుత్వం సుమారు రూ.100 కోట్లతో నిర్మించిన కాళోజీ కళాక్షేత్రంలో, తెలంగాణ కోసం పాటలు పాడి, కళారూపాలను ప్రదర్శించి,తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సాధనలో పాలుపంచుకున్న కళాకారుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం హన్మకొండలోని చౌరస్తా నుండి బాలసముద్రం కళాక్షేత్రం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ఎఫ్ ష్ట్ర అధ్యక్షులు కన్నం సునిల్ ఎస్ఐఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు దూడపాక నరేష్ మాట్లాడుతూ తెలంగాణ కళారూపాలను జానపదాలు, ఒగ్గు కథ, బుర్రకథ లాంటి కళారూపాలతో మన తెలంగాణ గొప్పతనాన్ని భారతదేశ వ్యాప్తంగా చాటిచెప్పి, పద్మశ్రీ అవార్డు సాధించిన కళాకారుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. గత మూడు నెలలుగా ఉద్యమిస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేని ఆవేదన వ్యక్తం చేశారు. కళలకు సంబంధంలేని కళాకారులతో సంబంధం లేని వ్యక్తుల పేర్లు, వారి విగ్రహాలను ఏర్పాటు చేయడం సరికాదన్నారు. కాగా కళాక్షేత్రం వద్ద పోలీసులకు విద్యార్థులకు మధ్య తోపులాట జరగడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విద్యార్థి నాయకులను పోలీసులు అరెస్టు చేసి సుబేదారి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కళాక్షేత్రంలో కళాకారుల విగ్రహాలు పెట్టేంత వరకు ఉద్యమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సౌత్ ఇండియా స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు దూడపాక నరేష్, తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్, తదితర విద్యార్థి సంఘాల నాయకులు రాగూర్,మణితేజ, కుమార్, కలాం,నదీంపాషా, సంజయ్ పాల్గొన్నారు.



భూ సంస్కరణల ఘనత సీపీఐదే

నవతెలంగాణ-ధర్మసాగర్

భూస్వాముల చేతుల్లో ఉన్న భూమిని పేదలకు పంచాలని భూసంస్కరణలు అమలు చేసిన ఘనత సీపీఐకే దక్కుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పెద్ద పెండ్యాల గ్రామంలో పార్టీ మండల కౌన్సిల్ సమావేశం రాజారపు రాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ స్వతంత్ర పోరాటంలో సిపిఐ గణనీయ పాత్ర పోషించిందని అన్నారు. అంతరాలేని సమాజం కోసం ప్రజా ఉద్యమాలు నిర్మించిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500మంది కమ్యూనిస్టు కార్యకర్తలు, నాయకులు అమరులయ్యారని, పది లక్షల ఎకరాల భూమిని 3000 గ్రామాలను విముక్తి చేసిన ఘనత తమ పార్టీకే దక్కుతుందన్నారు. డిసెంబర్ 10వ తేదీ నుండి 26 వరకు హనుమకొండ జిల్లావ్యాప్తంగా పార్టీ వార్షికోత్సవం సందర్భంగా గ్రామ గ్రామాన జెండాలు ఎగరేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా కార్యవర్గసభ్యులు మునగాల బిక్షపతి,కర్రే లక్ష్మణ్,బట్టు మల్లయ్య, గోకల రాజయ్య, మాలతి శంకర్ నాయక్, మమత గట్టయ్య, ప్రతాప్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారిగా మురళీధర్‌రెడ్డి

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా మైనారిటీ వేల్ఫేర్ అధికారిగా డి మురళీధర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్ రావుతోపాటు పలువురు మురళీధర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఈగ వెంకటేశ్వర్లు, అన్వ ర్ హుస్సేన్, వెంకటేశ్వర్లు, సంతోష్ కుమార్, రఘుపతి రెడ్డి, సాయిరాజ్, విక్రమ్ పాల్గొన్నారు.



అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

• వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హనుమకొండ నియోజకవర్గ అభివృద్ధి , సంక్షేమం పట్ల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం కుడా కార్యాలయంలోని సమావేశ మందిరంలో మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తనాజీ వాకాడేతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ పరిధి అన్ని డివిజన్‌ల వారిగా జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. టెండర్‌లు వేసి ఇంకా పనులను ప్రారంభించని కంట్రాక్టర్లకు నోటీసులు అందించి మళ్ళీ పనులు చేయకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. పనులపై జరుగుతున్న జాప్యం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. భద్రకాళీ బండ్ పనులు దాదాపు పూర్తి కావచ్చాయని తెలిపారు. బొంది వాగు పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు. పబ్లిక్ గార్డెన్స్ ఆవరణలో నిర్మించిన



శంకు చుట్టూ వాహనాలు నిలిపి ఉండటం వలన చూపరులకు ఇబ్బంది ఉందని తక్షణమే స్థానిక వాహనాల యజమానులకు నోటీసులు ఇవ్వాలని అన్నారు. లేదంటే ట్రాఫిక్ పోలీస్‌లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పనిచేయని శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లను, జవాన్ లను తొలగించాలని ఆదేశించారు. వార్డుల్లో చాలా చోట్ల డ్రైన్‌లు నిండి ఉండడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కాజీపేట మార్కెట్, బాలసముద్రం ఎల్ఐసి ఆఫీస్ పక్కన పలు ప్రధాన కూడలిల వద్ద చిరు వ్యాపారాలకు కేటాయించిన స్థలాలలోనే వ్యాపారాలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అందరికీ 15రోజుల నిర్ణీత సమయం తెలియజేసి సమస్య పరిష్కరించాలని అన్నారు. కాజీపేట్, సోమిడి, గోపాలపురం ప్రాంతాలలో నీటి సమస్య ఉందని పరిష్కరించాలన్నారు. రానున్న వేసవి నాటికి నగరంలో ఎక్కడ కూడ నీటి ఎద్దడి లేకుండా చూడాలని, ఇతర సమస్యలు పరిస్కరించాలని సూచించారు. కోతుల సంతతి నివారణ చర్యలు చేపడుతూనే పట్టుకున్న కోతులను పరిసర ప్రాంతాల్లో కాకుండా సూదురా అడవి ప్రాంతాల్లో వదిలేలా చూడాలని తెలిపారు. కాళోజి కళాక్షేత్ర నామకరణ బోర్డులలో ఉర్దూ బోర్డు కూడా ఉండాలని తెలిపారు. నగరంలోని పలు జంక్షన్‌లలో ట్రాఫిక్ సిస్టం ఏర్పాటు చేయాలాని అన్నారు. గోకుల్ జంక్షన్, పెగడపల్లి డబ్బాల ప్రాంతాలలో వెడల్పు కార్యక్రమం మున్సిపల్ అధికారులు, పోలీస్‌శాఖ అధికారులు కలిసి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పోలీస్, ట్రాఫిక్, ఇరిగేషన్, రోడ్లు భవనలు,విద్యుత్తు శాఖ,స్మార్ట్ సిటీ, మున్సిపల్ శాఖ,కూడా అధికారులు, దేవదాయ శాఖ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-ధర్మసాగర్

కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పాటించి రైతులకు నష్టం జరగకుండా చూడాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కొనుగోలు కేంద్రాల యాజమాన్యానికి సూచించారు. సోమవారం మండలంలోని ధర్మసాగర్, మల్లక్కపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ధర్మసాగర్ గ్రామంలోని ఐకేపీ, సహకార బ్యాంక్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. వరి ధాన్యాన్ని నాసిరకం, మేలు రకం నాణ్యత చూసే పరికరాలను వారు తీసుకుంటున్న ప్రమాణాలను పరిశీలించారు. రైతులకు



ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, కొలతల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఊరు కునేదని లేదని హెచ్చరించారు. ముందస్తు ధాన్యం ఆరబోసిన రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ధర్మసాగర్ గ్రామంలోని సంపద వనాలను సందర్శించి వారు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం మల్లకపల్లి గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్లను పరిశీలించి అంగన్వాడీ టీచర్లకు సూచనలిచ్చారు. జిల్లా పరిషత్ పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి పరిశుభ్రత పాటించాలన్నారు. డీఆర్‌డీఓ పీడీ నాగ పద్మజ, తాసిల్దార్ సదానందం, ఎంపీడీవో కె అనిల్‌కుమార్, ఏపీఎం అనిత, సీసీ కవిత, ఎంపీఓ ఆఫ్జల్, ట్రైబల్ వెల్ఫేర్ డీఈ, ఏఈ, బిడబ్ల్యూఓ, ఐసీడీఎస్ సూపర్వైజర్స్, ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



జాతీయస్థాయి ఉత్తమ మండల సమాఖ్యగా ఎల్కతుర్తి

• తెలంగాణ నుండి మొదటిసారి ఎంపిక

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎల్కతుర్తి మండల సమాఖ్య ప్రతిభ చూపింది. జాతీయస్థాయి ఎస్‌హెచ్ జీ -2024కు ఎంపికైంది. హైదరాబాద్‌లో నవంబర్ 22న జరిగే జాతీయస్థాయి సదస్సులో ఎల్కతుర్తి మండల సమాఖ్య అధ్యక్షురాలు ఆర్ స్వర్ణలత ఈ అవార్డును అందుకోనున్నారు. భారతదేశంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన (ఎస్‌హెజీ) సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళా సమాఖ్య ల నుండి (ఏపీ ఎంఏఎస్) ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి సంస్థ, ఎస్బీఐ, ఎఫ్ డబ్ల్యూడబ్ల్యూబీ, ఎనేబుల్ నెట్‌వర్క్, ప్రధాన్, డీజీఆర్వీ జర్మన్ సంస్థలు మూడేళ్ళుగా ఏటా జాతీయస్థాయిలో నామినేషన్లు స్వీకరించి, బహుమతులు అందిస్తున్నాయి. సమాఖ్య పనితీరు, అందిస్తున్న సేవలు, వనరులు, ఆస్తుల నిర్వహణ, వాటి నాణ్యత, సమావేశాలు, హాజరు, రుణాల స్వీకరణ, చెల్లింపులు, పొదుపు, సభ్యుల పనితీరు, స్వయం సమృద్ధి సాధనలో సాధించిన లక్ష్యాలను ప్రామాణికంగా తీసుకుని ఎంపిక చేస్తున్నాయి. ఆగస్టులో మొదటి విడత, ఈ నెల 9న రెండో విడత నామినేషన్లు స్వీకరించాయి. దేశవ్యాప్తంగా 200 సమాఖ్యల నుండి నామినేషన్లు వచ్చాయి. ఈ మేరకు ఎల్కతుర్తి ఉత్తమ సమాఖ్యగా ఎంపికైందని, హైదరాబాద్ లో నవంబర్ 22న జరిగే జాతీయస్థాయి సదస్సులో అవార్డును అందించనున్నట్లు ఏపీఎం రవీందర్ తెలిపారు. సమాఖ్య పరిధిలో 942 సంఘాలున్నాయని, 10422 మంది సభ్యులున్నట్లు తెలిపారు. ఉత్తమ అవార్డుకు ఎంపికవడంపై మండల సమాఖ్య పాలకవర్గం, ఏపీఎం రవీందర్, వీవోఏలు, సిబ్బంది, సంఘ సభ్యులను కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ప్రాజెక్టు అధికారి నాగపద్మజ, ఏపీడీ సుధీర్ అభినందించారు.

ఫిర్యాదుదారులకు జవాబుదారిగా ఉండాలి

• హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-హసన్‌పర్తి



వివిధ సమస్యలను ఫిర్యాదు చేయడానికి వస్తున్న ఫిర్యాదుదారులకు పోలీస్‌లు జవాబుదారితనంగా ఉండాలని హన్మకొండ ఏసీపీ కొత్త దేవేందర్ రెడ్డి సూచించారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ రవికుమార్ పోలీస్ సిబ్బందితో కవాతు నిర్వహించి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు పోలిస్ అధికారులు చేస్తున్న సేవలు నేటి తరానికి స్ఫూర్తిదా యకంగా ఉండాలని అన్నారు. వృత్తిలో ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటించాలన్నారు.అనంతరం స్టేషన్ రికార్డులను, సిడి ఫైల్స్, వార్షిక తనిఖీలు నిర్వహించారు.పోలీస్ స్టేషన్లో నమోదు అవుతున్న కేసుల వివ రాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవీందర్, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అజీజ్ ఖాన్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

విద్యార్థులు క్రీడా పోటీల్లో రాణించి జిల్లాకు, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎండి అజీజ్ ఖాన్ అన్నారు. సోమవారం హనుమకొండ జెఎన్ఎస్ స్టేడియంలో అండర్ -19 జూనియర్ కళాశాలల క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. హనుమకొండ డివైఎస్ఓ గుగులోతు అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగాయి. పోటీల ప్రారంభోత్సవానికి అజీజ్ ఖాన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడాకాలకు నిలయం వరంగల్ అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. పోటీల ఆర్గనైజింగ్ సెక్రెటరీ, హనుమకొండ డీవైఎస్ఓ గుగులోతు అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 29వ తేదీ వరకు ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 19 జూనియర్ కళాశాలల క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. హ్యాండ్ బాల్, బ్యాడ్మింటన్, ఉషు, టెన్నికాయిట్, సాఫ్ట్ టెన్నిస్, మాల్కంబ్, సెపక్ తాక్ర క్రీడాంశంలో పోటీలను నిర్వహించామని తెలిపారు. ఉమ్మడి జూనియర్ కళాశాల నుండి దాదాపు వెయ్యి మంది క్రీడాకారులు హాజరయ్యారని చెప్పారు. నేడు సైక్లింగ్, పవర్ లిఫ్టింగ్, బీచ్ వాలీబాల్, షుటింగ్, స్కేటింగ్, బేస్ బాల్, గట్కా, తాంగా, రగ్బీ, యోగ, కష్, స్కాష్ క్రీడాంశంలో పోటీలు జరుగుతాయని తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయి జూనియర్ కళాశాల క్రీడా పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన క్రీడాకారులకు కలెక్టర్ చేతుల మీదగా బహుమతులు అందజేస్తామని తెలిపారు. బ్యాడ్మింటన్ పోటీలను ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రెటరీ డాక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో బ్యాడ్మింటన్ క్రీడకు మంచి ఆదరణ ఉందని తెలిపారు. క్రీడల్లో అంతర్జాతీయ స్థాయిలో రాణించి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సుజన్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, వాసు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



దళారులను నమ్మి మోసపోవద్దు: ఏపీఎం నారాయణ

నవతెలంగాణ-కమలాపూర్



రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఏపీఎం నారాయణ అన్నారు. సోమవారం మండలంలోని గుండేడు, మర్రిపల్లిగూడెం, శనిగరం, మాదన్నపేట, గూనిపర్తి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసా య మండల వ్యవసాయ అధికారి లక్ష్మారెడ్డితో కలిసి ప్రారంభించారు. రైతులు పండించిన పంటను నేరుగా మరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని సూచించారు. సన్నరకం దాన్యానికి ప్రభుత్వం రూ.500 బోనస్ గా ఇస్తుందని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ఆరబోసి తేమ లేకుండా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పిస్తామని తెలి పారు. ఈ కార్యక్రమంలో సీసీలు మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా మురళీకృష్ణ

నవతెలంగాణ-కమలాపూర్



కమలాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షునిగా మౌటం మురళి కృష్ణను ఏకగ్రీవంగా సోమవారం ఎన్నుకున్నారు. గత ఆరు నెలలుగా ఎంతో ఉత్కంఠ భరితంగా ఎదురుచూస్తున్న మత్స్య సహకార సంఘం అధ్యక్ష , కార్యవర్గ సభ్యుల ఎన్నిక ఎట్టకేలకు పూర్తి కావడం జరిగింది. అధ్యక్షునిగా మౌటం మురళీకృష్ణ, ఉపాధ్యక్షునిగా మౌటం నిరంజన్, డైరెక్టర్లుగా మౌటం లక్ష్మయ్య, మౌటం బిక్షపతి, మౌటం కుమారస్వామి, బండి కొమురయ్య జంగిలి సాంబయ్య మౌటం రమేష్ , గంధసిరి బిక్షపతి లు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గంధసిరి కొమురయ్య, మౌటం సమ్మయ్య, డా. మౌటం కుమా రస్వామి, మౌటం శ్రీనివాస్, బండి రవి, గంధసిరి రవికుమార్ కొండ మొగిలి లు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

'శివాని'లో న్యాయ విజ్ఞాన సదస్సు

నవతెలంగాణ-నయీంనగర్



వరంగల్ జిల్లాల న్యాయ సేవా అధికార సంస్థల ఆధ్వర్యంలో ఎర్రగట్టుగుట్ట వద్ద శివాని బాలికల జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును సోమ వారం నిర్వహించారు. విద్యార్థులకు చైల్డ్ అబ్యూస్ గురించి, పోక్సో చట్టం గూర్చి, బాల కార్మిక వ్యవస్థ గురించి, బాల్య వివాహాల గురించి , న్యాయ సేవాధికార సం స్థలు అందించే సేవల గురించి న్యాయమూర్తులు వివరించారు. ఈ కార్యక్ర మంలో హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి క్షమా దేశ్ పాండే, వరంగల్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి సాయికుమార్, చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ దేవులపల్లి శ్రీకాంత్, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ జయంతి, సఖి సెంటర్ లీగల్ అడ్వైజర్ హైమావతి, శివాని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సబితా పాల్గొన్నారు.

అణచివేతల నుండే స్త్రీల కథలు వచ్చాయి

నవతెలంగాణ- నయీంనగర్

ప్రాచీన కాలం నుండి నేటి వరకు స్త్రీలు వివక్షకు గురవుతున్నారని., అణచివేతల నుండే స్త్రీల కథలు వచ్చాయని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉప కులపతి ఆచార్య అనుమాండ్ల భూమయ్య అన్నారు. పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల హనుమకొండలో సోమవారం "తెలుగులో స్త్రీల కథా సాహిత్య ధోరణులు,"అనే అంశంపై తెలుగు విభాగం రెండు రోజుల జాతీయ నిర్వహించారు. ఈ సదస్సుకు కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ చంద్రమౌళి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఆచార్య అనుమాండ్ల భూమయ్య, గౌరవ అతిథిగా యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పూర్వ ప్రధానాచార్యులు ఆచార్య బన్న అయిలయ్య, కాకతీయ యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్,కేంద్ర సాహిత్య అకాడెమీ పురస్కార గ్రహీత ఆచార్య కాత్యాయనీ విద్మహే పాల్గొన్నారు. ఈ సదస్సులో 80మంది రాసిన పరిశోధక పత్ర వ్యాసాలను ఐఎస్‌బిఎన్‌తో కూడిన సావనేర్‌ను నిర్వాహకుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం అతిథులను పుష్పగుచ్ఛం, శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. వివిధ కళాశాలల నుండి వచ్చిన ఉపన్యాసకులు,పరిశోధకులు, ఔత్సాహికులు వారి పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, ఐ క్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్, సురేష్ బాబు, అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్. ఎం అరుణ, అధ్యాపకులు హెప్సిబా, డాక్టర్ లక్ష్మీకాంతం, బోధన బోధనేతర సిబ్బంది, ఇతర కళాశాలల అధ్యాపకులు,పరిశోధకులు పాల్గొన్నారు.



టీడీపీ మండల అధ్యక్షులు మధుకర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - ఆత్మకూరు

టీడీపీ ఆత్మకూరు మండల అధ్యక్షులు గోనే మధుకర్ జన్మదిన వేడుకలు టీడీపీ శ్రేణులు మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పరకాల నియోజకవర్గ బాధ్యులు కందుకూరి నరేష్, మధుకర్‌ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో వరంగల్ పార్లమెంట్ కార్యదర్శి హరిదాస్యం సురేష్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కోక్కరకొండ కుమారస్వామి, గీసుగొండ మండల అధ్యక్షులు, తాటి సాంబశివరావు, ఆత్మకూరు మం డల సీనియర్ నాయకులు మరిగిద్దె రాజేశ్వరరావు, తదితరుల పాల్గొన్నారు.



క్రీడాకారులకు క్రీడా దుస్తులు బహూకరణ

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండల కేంద్రం లోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పేరుమండ్ల సమ్మయ్య స్మారకార్థం పెరుమాండ్ల సమ్మయ్య గౌడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రకీడాకారులకు క్రీడా దుస్తులు సోమవారం బహూకరించారు. వాలీబాల్ క్రీడలో జిల్లా స్థాయికి ఎంపికైన వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పెరుమండ్ల జయంత్, క్రాంతి మాట్లాడుతూ వారి తండ్రి ఆశయాల కొనసాగించడానికే ఈ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. పాఠశాల ఇన్‌చార్జి హెడ్ మాస్టర్ శ్రీరాం రఘుపతి మాట్లా డుతూ ఉన్నత చదువులు చదివి తండ్రి ఆశయ సాధన కోసం ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు వేల్పుల రాజు కుమార్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు సూదం సాంబమూర్తి, బండి ప్రసాద్ ,ఉపాధ్యాయులు బుర్ర సదయ్య, కుచనపల్లి శ్రీనివాస్, బొమ్మ రాజమౌళి, రామనారాయణ, సుజాత సరళ దేవి, నీలిమ రెడ్డి, విజయలక్ష్మి ఉస్మాన్ అలీ, గడ్డం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి



సామాజిక మరియు ఆర్థిక సర్వే ద్వారా వివిధ వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులు ఎలాంటి పొరపాట్ల కు తావులేకుండా నమోదులు చేసేందుకు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో సామాజిక ఆర్థిక సర్వే, ధాన్యం కొనుగోళ్ల, నవంబర్ 2వ తేదీన రాష్ట్ర బీసి కమిషన్ చైర్మన్, సభ్యులు హన్మకొండలో నిర్వహించు ప్రజాభిప్రాయ సేకరణ తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సామాజిక ఆర్థిక సర్వే ప్రక్రియపై సమగ్ర అవగాహనకలిగి ఉండాలని తెలిపారు. ప్రతి రోజు సర్వే అనంతరం వివరాలను డేటా ఎంట్రీ చేసేందుకు అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను సిద్ధం చేయాలని తెలిపారు. నేడు ఉదయం.9.30 గంటలకు ఐడిఓసి కార్యాలయంలో పర్యవేక్షకులకు మాస్టర్ ట్రైనరులతో శిక్షణా కార్యక్రమం ఉంటుందని అన్నారు. తదుపరి పర్యవేక్షకులు మండల స్థాయి సర్వేలో పాల్గొననున్న ఎన్యూమరేటర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సర్వే ప్రక్రియ నిర్వహణకు ఎన్యూమరేషన్ బ్లాకులుగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 933 బ్లాకులు ఏర్పాటు చేశామని ఈ సర్వే ప్రక్రియ నవంబర్ 25 వరకు పూర్తి చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. నవంబర్ 2వ తేదీన ఉదయం 10 గంటలకు హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్, సభ్యులు అన్ని వర్గాల సమగ్ర సమాచార సేకరణ ప్రక్రియపై నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణపై ప్రజలు కుల సంఘాల నాయకులు, మేధావులు, సంచార జాతులు, ప్రజా ప్రతినిధులు తదితరులు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న బీసీ సంక్షేమ అధికారి కార్యాలయంలో విజ్ఞాపనలు అంద చేయాలని తెలిపారు. బీసీ కమిషన్ ద్వారా అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలు, సూచనలు సేకరించబడుతున్నాయని, కమిషన్, సభ్యులు ప్రజల అభిప్రాయాలను సేకరించి వాటిపై వివరణాత్మక నివేదికను రూపొందించనున్నారని తెలిపారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని వారి వారి అభిప్రాయాలను తెలియజేయాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఎంపీవోలు మండల, గ్రామ స్థాయిలో సర్వే ప్రక్రియను పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. వచ్చే వారం నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో కొనుగోలుకు సన్నదంగా ఉండాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశించిందని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రైతుల నుండి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీవో మంగీలాల్, బీసీ సంక్షేమ అధికారి శైలజ, పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, మేనేజర్ రాములు, సహకార అధికారి వాలియా నాయక్, డీఆర్డీఓ అవినాష్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



కాళేశ్వరం హుండీ ఆదాయం రూ.22,27,805

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం హుండీలోని డబ్బులను సోమవారం ఈవో ఏ మారుతి ఆధ్వర్యంలో లెక్కించడం జరిగింది. హుండీల పర్యవేక్షణాధికారిగా ఇన్‌స్పెక్టర్ నందనం కవిత పాల్గొన్నారు. 3 నెలల 25 రోజులకు గాను రూ.22,27, 805 ఆదాయం వచ్చినట్టు ఈఓ మారుతి, పర్యవేక్షణాధికారి ఎన్ కవిత, తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్ యూనియన్ బ్యాంక్ సిబ్బంది, దేవస్థానం సిబ్బంది, కరీంనగర్ అన్నమయ్య సేవా ట్రస్ట్ సభ్యులు, కామారెడ్డిశ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు, కరీంనగర్ శ్రీ లలిత సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

భూ సేకరణ అంతా లోపభూయిష్టం

- రైతులను అన్యాయం చేసిన తెలంగాణ మహారాష్ట్ర ప్రభుత్వాలు : బాధిత రైతులు

నవతెలంగాణ-మహదేవపూర్



కాళేశ్వరం ప్రాజెక్టు పరిధి మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో భాగంగా రైతుల వద్ద నుండి సేకరించిన భూముల సర్వే లోపభూ ఇష్టంగా ఉందని మహారాష్ట్రలోని గడిచిరోల్ జిల్లా సిరివంచ తాలూకా పరిధి 10 గ్రామాలకు సంబంధించిన రైతు నాయకులు ఆరోపించారు. సోమవారం మహదేవపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మహారాష్ట్ర రైతులు మద్దికుంట గ్రామానికి చెందిన ముద్దం తిరుపతి, రాంప్రసాద్, శ్రీనివాస్, రమేష్, జానంపల్లి, అరుడ చింతలపల్లి రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణలో గత ప్రభుత్వం చేపట్టిన మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో మహారాష్ట్ర సిరొంచ తాలూకాలో పలు గ్రామాలకు సంబంధించిన రైతుల భూములు మునిగి నష్టపోతున్నామని అన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు విచారణ జరుగుతున్న జస్టిస్ ఘోస్ట్ కమిషన్‌కు లేఖ రాశామని అన్నారు. మేడిగడ్డ నిర్మాణంలో గడ్చిరోలి జిల్లా సిరంచ తాలూకా లోని 10 గ్రామాలకు చెందిన భూమి సేకరించి తప్పుడు నివేదికలు ఇచ్చారని ఆరోపించారు. ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించాక నిర్మాణం చేపట్టాల్సిన ప్రాజెక్టు నుతక్కువ భూమి ముంపునకు గురవుతుందని తప్పుడు నివేదికలతో నిర్మాణం చేపట్టి రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తమ ప్రాంతంలో మేడిగడ్డకు సంబంధించి 373.80 హెక్టార్లు మాత్రమే అవసరమవుతుందని అంచనా వేసిన అధికారులు నిర్మాణం చేపట్టాక 5 వందల హెక్టార్ల భూమి ముంపునకు గురవుతుందని తెలంగాణ ప్రభుత్వం మహారాష్ట్ర ప్రభుత్వంతో కలిసి తప్పుడు నియోజకవర్గ భూ సేకరణ జరిపినట్టు ఆరోపించారు. నష్టపరిహారం కూడా పూర్తిగా అందించలేదని వాపోయారు. 373.80 హెక్టార్ల భూమి సేకరించిన అధికారులు 234.91 డాక్టర్లకు మాత్రమే డబ్బులు చెల్లించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక బృందాలతో వాస్తవాలను తెలుసుకొని సిరోంచ తాలూకా మద్ది కుంట, జనంపల్లె, చింతలపల్లి 10 గ్రామాల నుంచి సుమారు 30 మంది రైతులను ఆదుకోవాలని కోరారు.

నేడు బుగులోని జాతర వేలం : ఈఓ శ్రీనివాస్

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని తిరుమలగిరి శివారు బుగులోని గుట్టల్లో నవంబర్ 14 నుండి 18 వరకు జరిగే శ్రీ బుగులోనివెంకటేశ్వర స్వామి జాతర పురస్కరించుకుని నేడు తిరుమలగిరి గ్రామపంచాయతీ సమీపంలో జాతరలో కొబ్బరికాయలు, లడ్డు పులిహార, పేలాలు పుట్నాలు అమ్ముకునేందుకు వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో బిల్ల శ్రీనివాస్, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ రొంటాల వెంకటస్వామి ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు ధరావత్తు సొమ్ము చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు.

రోడుకిరువైపులా తుమ్మ చెట్లు తొలగింపు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మొగుళ్ళ పల్లి నుండి నవాబుపేట గ్రామాల మధ్య బిటి రోడ్డుకు ఇరు వైపులా ఏపుగా పెరిగిన తుమ్మ చెట్లను మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎర్రబెల్లి పున్నం చందర్ రావ్ తన స్వంత ఖర్చుతో సోమవారం తొలగించారు. రెండు గ్రామాల మధ్య రోడ్డుకు ఇరువైపులా తుమ్మ చెట్లు పెరిగి వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో గ్రామస్తుల కోరిక మేరకు చెట్లను తొలగించి సమస్యను పరిష్కరించారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నవవుతూ ప్రజల అభిమానాన్ని చూరగొంటు న్నాడు. తుమ్మ చెట్లు తొలగించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-రేగొండ



అనారోగ్యంతో మృతిచెందిన బాధిత కుటుంబానికి సోమవారం జగ్గయ్య పేట, సుల్తాన్పూర్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజే శారు. మండలంలోని జగ్గయ్యపేట గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ దామా రాజు తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు ఒక్కొక్కరు రూ.1000 చొప్పున వేసుకొని మొత్తం రూ.20వేలు బాధిత కుటుంబానికి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూని యన్ ప్రెసిడెంట్ పోతిరెడ్డి సాంబయ్య వైస్ ప్రెసిడెంట్ బొంగు బిక్షపతి, కోశాధికారి మార్క కమలాకర్, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

స్నేహితురాలి కుటుంబానికి సాయం

నవతెలంగాణ-చిట్యాల



మండల కేంద్రంలోని వెంకటరావుపల్లి(సి) గ్రామానికి చెందిన మూగల చంద్రయ్య తీవ్ర అనారోగ్యంతో కొంతకాలంగా బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబమైన చంద్రయ్యకు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఈ క్రమంలో చంద్రయ్య అనారోగ్య ఖర్చుల బారం ఇద్దరి కూతుర్ల పై పడింది. పెద్ద కూతు రు రమ పడుతున్న బాధను చూసి చెలించిన ఆమె తోటి పదవ తరగతి 2006 బ్యాచ్ మిత్రులు, ఇంటర్, డిగ్రీ మిత్రులు కలిసి జమ చేసిన రూ.18 వేలను ఆర్థిక సాయంగా సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు అంద జేశారు. స్నేహితురాలి కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం చల్ల శ్రీనివాసరెడ్డి, పిట్టల రాణి, గోల్కొండ మీనా, లక్ష్మి, రాణి పాల్గొన్నారు.



గైర్హాజరైన సింగరేణి ఉద్యోగులకు కౌన్సిలింగ్

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని సింగరేణి ఓసి3 ప్రాజెక్టులో పనిచేస్తున్న సింగరేణి గైర్హాజరైన ఉద్యోగులకు సోమవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. జనరల్ మేనేజర్ హబీబ్ హుస్సైన్ ఆదేశాల మేరకు గైర్హాజరు ప్రవర్తనతో ఉన్న ఉద్యోగులకు విధుల పట్ల బాధ్యతను పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించాలన్నారు.. ఈ కౌన్సిలింగ్‌ను మేనేజర్ భాను ప్రసాద్ మరియు రాంబాబు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌన్సిలింగ్‌లో ఉద్యోగులకు విధుల్లో నిరంతర హాజరు అవసరాన్ని వివరంగా వివరించడంతో పాటు, క్రమంగా గైర్హాజంవుతూ సంస్థ పనితీరును ప్రభావితం చేస్తున్న ఉద్యోగులను భాగస్వామ్యం చేయించారు. క్రమం తప్పకుండా విధులకు హాజరు కాని ఉద్యోగులు సంస్థ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమం ద్వారా ఉద్యోగులు తమ బాధ్యతను గుర్తించి, సంస్థ అభివృద్ధికి తోడ్పడేలా నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ సాయి కృష్ణ, యూనియన్ నేతలు శంకర్, రాజేష్, పీఓఏ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయుల పెండింగ్ డీఏలు చెల్లించాలి'

నవతెలంగాణ-చిట్యాల

ప్రభుత్వం ఎన్నికల ముందు ఉపాధ్యాయులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు నాలుగు డీఏలను వెంటనే చెల్లించాలని టీపీయూఎస్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల తాసిల్దార్ హేమకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు వినతి పత్రాలు అందజేసినట్టు చెప్పారు. పిఆర్సి రిపోర్ట్ తెప్పించుకొని జీఓ 317 సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కానుగుల రఘుపతి, మండల ప్రధాన కార్యదర్శి గోపగాని భాస్కర్ జిల్లా అధ్యక్షులు మారబోయిన మహేందర్, మండల గౌరవ అధ్యక్షులు శ్రీరాం రఘుపతి, జిల్లా బాధ్యులు బుర్ర సదయ్య మనోహర్ పాల్గొన్నారు.

జీఓ 317 బాధితులందరికీ న్యాయం చేయాలి : డీటీఎఫ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ డీఏలు చెల్లించాలని, జీఓ 317 బాధితులందరికి న్యాయం చేయాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) అధ్యక్ష, కార్యదర్శులు రమణారెడ్డి, తిరుపతి ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయాల పట్ల ఉపాధ్యాయ ఉద్యోగుల్లో అసంతృప్తి నెలకొందని అన్నారు. అధికారంలోకొచ్చిన 15రోజుల్లో పెండింగ్ డీఏ, పెండింగ్ బిల్లులు విడుదల చేస్తామని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని, జీఒ 317 బాధితులందరికీ న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొని నేడు అమలు చేయకపోవడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని పునర్ సమీక్షించుకుని, మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించి సమస్యలన్నింటినీ పరిష్కరించాలని కోరారు. లేదంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



'పొన్ను స్వామి'తో ఆర్థిక ఇబ్బందులు

- ఫర్టిలైజర్ షాపు యజమానులు

నవతెలంగాణ-చిట్యాల

పొన్ను స్వామి పురుగుమందులతో మండలంలోని ఫర్టిలైజర్ షాపు యజమానులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఫర్టిలైజర్ షాప్ మండల అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ, కమిటీ సభ్యులు ఆరోపిం చారు. సోమవారం వారు విలేకర్లతో మాట్లాడారు. మండల వ్యాప్తంగా సు మారు 45 నుంచి 55 ప్రభుత్వం ఆమోదం పొందిన లైసెన్స్ ఫర్టిలైజర్స్ ఫస్ట్ సైడ్స్ షాప్స్ ఉన్నాయని పేర్కొన్నారు. ఏటా ప్రభుత్వానికి లైసెన్స్ రూపంలో డబ్బులు కడుతూ ప్రతి అమ్మకం పట్ల రికార్డ్స్ రాస్తూ ప్రభుత్వం విధించిన టాక్సీలు, జీఎస్టీలు చెల్లిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆమోదిత పురుగుమందు లను విక్రయిస్తున్నామన్నారు. తాము వివిధ కంపెనీల ద్వారా తీసుకున్న స్టాకును అమ్మ లేక కంపెనీ వారికి డబ్బులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి ఎలాంటి బిల్లులు లేకుండా కేవలం రైతుల వద్ద అధిక సొమ్మును వసూలు చేస్తున్న ఎలాంటి లైసెన్స్ లేని పొన్ను స్వామి పురుగుమందులను నిషేధించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకుండా ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకొని కొందరు వ్యక్తులు తమ లాభాన్ని గండి కొడుతు న్నారన్నారు. వెంటనే వాటిని నిషేధించాలని కోరారు. లేదంటే ఫర్టిలైజర్ య జమానులు అప్పుల పాలై షాపులు తొలగించుకునే పరిస్థితి ఏర్పడు తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి వెంట ఫర్టిలైజర్స్ యజమానులు పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ కుందనపెల్లి గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-టేకుమట్ల



టేకుమట్ల మండలం కుందనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఐలయ్య ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ గ్రామ కమిటీని ఎన్ను కున్నారు. గౌరవ అధ్యక్షులుగా మిట్టపల్లి సురేష్, అధ్యక్షులుగా పొరనంది రాజు, ఉపాధ్యక్షులుగా మాడ్గుల సదయ్య, ప్రధాన కార్యదర్శిగా రేణికుంట్ల సతీష్, కోశాధికారిగా ఆకినపల్లి మొండయ్య, కార్యదర్శిగా అరకొండ రమేష్ ప్ర చార కార్యదర్శిగా శాస్త్రాల కుమార్‌తోపాటు సహాయ కార్యదర్శులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి భూపెల్లి రవీందర్, మండల ఉపాధ్యక్షుడు మాడుగుల వీరయ్య, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, గ్రామ ప్రధాన కార్యదర్శి పురుషోత్తం శంకర్, అరకొండ రాజయ్య,మాడ్గుల ప్రకాష్, గ్రామ యూత్ అధ్యక్షుడు అరకొండ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

నృత్య కళాకారిణి అలకనందకు అరుదైన గౌరవం

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని ఆన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వర్ధమాన నృత్య కళాకారిణి బానోత్ అలకనంద రాథోడ్ గత రెండు సంవత్స రాల నుండి జిల్లాస్థాయి నుండి జాతీయస్థాయి సాంస్కతిక కళా వేదికలపై అనేక రకాల నృత్య ప్రదర్శనతో అందరిని ఆకట్టుకుంది. ఎంతో మంది ప్రముఖుల చేతుల మీదుగా పలు రకాల అవార్డులు అందుకుంటూ పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు. గత రెండు సంవత్సరాలుగా భరత నాట్యంలో రానిస్తున్న కుమారి అలకనంద రాథోడ్ భరత నాట్య నృత్య ప్రదర్శనలను యునైటెడ్ నేషన్ ఇంటర్ నేషనల్ పేస్ కౌన్సిల్ వారు వాటిని ఆధారంగా తీసుకుని అంతర్జాతీయ భరత నాట్యం అవార్డుకి ఎంపిక చేశారు. నవంబర్ 23న తమిళనాడు రాష్ట్రం ఊటీలో జరిగే అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా అలకనంద అవార్డుని అందుకోనున్నారు. కూతురు అంతర్జాతీయ అవార్డుకి ఎంపిక అవడం పట్ల తల్లిదండ్రులు, బంధువులు,స్నేహితులు, గ్రామస్థులు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అలాగే భూపాలపల్లి బాలాజీ స్కూల్స్ యాజమాన్యం సంతోషం వ్యక్తం చేస్తూ అలకనందను అభినందించారు.



సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజా సమస్యలపై స్పందిసూ సత్వర పరిష్కారాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఫిర్యాదును స్వయంగా స్వీకరించి, వాటికి తగిన పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ప్రజావాణికి వినతుల వెల్లువ

'నాకు 30 గేదెలు ఉన్నాయి. వాటి సంరక్షణకు ఉపాధి హామీ కింద క్యాటిల్ షెల్టర్ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్నాను. ఏపీఓ అంచనాలు తయారుచేసి పిడి కార్యాలయానికి పంపించారు. ఇంతవరకు మంజూరు కాలేదు. నాకు కాటిల్ షెల్టర్ మంజూరు చేయాలి.' అని కాటారం మండలానికి చెందిన పయ్యావుల పర్వతాలు దరఖాస్తు చేశారు. రెండు నెలలుగా వేతనం సరిగా రావడం లేదు. నెల వేతనం రూ.15 వేలు కాగా రూ.11వేలు మాత్రమే ఇస్తున్నారు. ఈపీఎఫ్, ఈఎస్ఐ కటింగ్స్ గురించి అడిగితే సరియైన సమాధానం ఇవ్వడం లేదు. గత రెండు సంవత్సరాలు నుండి ఒకటే యూనిఫామ్ ఇస్తున్నారు. ఐడి కార్డ్స్ ఇవ్వడం లేదు. యూనిఫామ్ కొరకు మా నుండి రూ.4200 వసూలు చేసి ఒకటే ఇచ్చారు. క్రమం తప్పక ప్రతి నెల వేతనాలు ఇప్పించాలి.' అని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సెక్యూరిటీ, పేషేంట్ కేర్. శానిటేషన్ సిబ్బంది ఫిర్యాదు చేశారు.2023 వరకు గ్రామ రెవెన్యూ సహాయకులుగా మహాదేవపూర్ తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించాను. వీఆర్వోలకు పదోన్నతులు కల్పనలో భాగంగా నాకు చైన్ మెన్ పదోన్నతి కల్పిస్తూ ఆర్డిఓ కార్యాలయం భూపాలపల్లి నియమించారు. నేను వికలాంగుడిని. 80 సంవత్సరాలు.పై బడిన వయోవృ ద్ధురాలైన నా తల్లి కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నది. ఆరోగ్య సంరక్షణ బాధ్యత నాదే. 50 కిలోమీటర్ల దూరం నుంచి రావడం, పోవడం ఇబ్బందిగా ఉంది. మహాదేవపూర్‌గానీ, పలిమెల తహసీల్దార్ కార్యాలయంకు డిప్యూటేషన్ కానీ బదిలీ కానీ చేయాలి.' అని మహదేవపూర్ మండలం, అంబటిపల్లి గ్రామానికి చెందిన పత్తి బుచ్చయ్య ఫిర్యాదు చేశారు. 'తాడిచర్ల గ్రామంలో టీఎస్ జెన్కో 2010లో 49 ఇండ్లు తీసుకున్నది. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద గత రెండు సంవత్సరాల క్రితం పరిహారం ఇచ్చారు. కానీ మైనర్, మేజర్ పిల్లలకు పరిహారం ఇవ్వలేదు. నష్టపరిహారం ఇప్పించాలి.' అని తాడిచర్ల గ్రామానికి చెందిన సోనా మరికొందరు ఫిర్యాదు చేశారు. కాగా చేసిన దరఖా స్తును తగు చర్యలు నిమిత్తం అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ఆర్డిఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజల సమస్యలను చట్టపరంగా పరిష్కారం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి శ్రీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత పోలీసు అధికారులకు సూచించారు. ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 23 మంది బాధితుల నుంచి అర్జీలను స్వీకరించి, వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ల ఎస్ఐ, సీఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశామన్నారు. ప్రజలు నిర్భయంగా స్వచ్ఛందంగా పోలిస్ సేవలు వినియోగించుకోవాలని కోరారు.

సోలార్ లైట్లు మంజూరు చేయాలని వినతి

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని నవాబుపేట గ్రామంలో సోలార్ లైట్లు మంజూరు చేయాలని గ్రామస్తులు కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి పింగిలి శ్రీనివాస్ రెడ్డి కలెక్టర్ రాహుల్ శర్మకు వినతిపత్రాన్ని అందజేశారు. సోమవారం భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నవాబ్ పేట గ్రామస్తులు తమ గ్రామంలో సోలార్ లైటర్ మంజూరు చేయాలని కలెక్టర రాహుల్ శర్మను, డిపిఓను కలిసి విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీలో నిధులు లేనందున కలెక్టర్ నిధుల నుండి 100 సోలార్ లైట్లు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ -కోల్ బెల్ట్



రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమ వారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ రాహుల్ శర్మకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. సంఘం జిల్లా అధ్యక్షులు అన్నారపు రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సకాలంలో అమలు చేయాలని కోరారు. భూమి హక్కు చట్టమును త్వరితగతన అమలు చేసి ప్రతి రైతుకు పట్టా పాస్ బుక్ ఇవ్వాలని, సన్న రకం వడ్లతోపాటు దొడ్డు రకం వడ్లకు కూడా క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ చెల్లించాలని కోరారు. వ్యవసాయ మార్కెట్ లలో దళారీ వ్యవస్థను అరికట్టాలని డిమాండ్ చేశారు. శాంతి కుమార్, పెంట రవి , కే వెంకటేష్, సదానందం, పరిష రాజయ్య, పరిష సదయ్య, చిగురు మామిడి మో హన్, కుమారస్వామి, రఘుపతి, సారంగపాణి, పెద్దపల్లి రమేష్, నబి, రాజ య్య సురేందర్, ఇందిర, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



డేంజర్ జోన్‌లో ఉన్నాం...

సురక్షిత ప్రాంతానికి తరలించాలని మంత్రికి వినతి

నవతెలంగాణ-మల్హార్‌రావు

డేంజర్ జోన్‌లో ఉన్నామని, తమను సురక్షిత ప్రాంతానికి తరలించాలని తాడిచర్ల కాపురం గ్రామాల భూనిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ తరపున రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వ్యవసాయ భూములను తీసుకున్న జెన్కో సంస్థ బొగ్గు తవ్వకాల ప్రాంతానికి దగ్గరగా డేంజర్ జోన్ ఉన్న ఇండ్లను సురక్షిత ప్రాంతాలకి తరలించాలని గతంలో పలుమార్లు జెన్కో అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని వాపోయారు. ఇళ్లను సర్వే చేసి నెంబర్లు వేసినారు, ఓపెన్ కాస్ట్ ప్రారంభమై ఏడు సంవత్సరాలు గడుస్తున్న తమను సురక్షిత ప్రాంతాలకు తరలించలేదని ప్రశ్నించారు. నివాసముంటున్న ఇండ్లు బ్లాస్టింగ్ దాటికి తట్టుకోలేక బీటలు వాడుతున్నాయని,కొన్ని ఇండ్లు ఇప్పటికే నేలమట్టమయ్యాయని వాపోయారు. బ్లాస్టింగ్ దుర్వాసనను వెదజల్లుతుంది దీనివలన చిన్న పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారు వ ద్ధులకు శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్నారని అన్నారు. వేసవిలో నీటి ఎద్దడికి గురవుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిచర్ల కాపురం గ్రామాల జెన్కో భూనిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసారపు రవి, కార్యదర్శి తాండ్ర సంతోష్ కుమార్, సభ్యులు పులిగంటి శారద, ఎల్లయ్య, రాజపోచయ్య పాల్గొన్నారు.



నిబంధనలు పాటించని షాపింగ్ మాల్స్‌పై చర్యలు తీసుకోవాలి

కాలిపోయిన విజయ శ్రీలక్ష్మి షాపింగ్‌మాల్, ఎస్ఆర్ బ్రదర్స్ షాపులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి

నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా కేంద్రంలో ఫైర్ అనుమతులు, కనీస అనుమతులు పాటించని షాపింగ్ మాల్స్ బట్టల దుకాణాలపై సూపర్ మార్కెట్లపై చర్యలు తీసుకోలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి అన్నారు. సోమవారం జనగామ పట్టణంలోని సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మోకు కనకారెడ్డి, బూడిది గోపిలు పాల్గొని మాట్లాడారు. జిల్లా కేంద్రంలో విజయ, శ్రీలక్ష్మి, ఎస్ఆర్ బ్రదర్స్ షాపింగ్ మాల్ షార్ట్ సర్క్యూట్ ద్వారా తీవ్రమైన అగ్ని ప్రమాదం ఏర్పడిందన్నారు. దీంతో వారికి భారీ ఆస్తి నష్టం వాటిల్లిందని, దీనికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లా కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా షాపింగ్ మాల్స్ పుట్టగొడుగుల్లా పుట్టుక వస్తున్నాయన్నారు. షాపింగ్ మాల్స్ పుట్టగొడుగుల్లా అనుమతులు ఉన్నాయి కాని ఏ ఒక్క షాపింగ్ మాల్‌కు ఫైర్ ఇంజన్స్ చుట్టూ తిరిగేంత స్థలం లేకుండా ఇరుకుగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి జనగాం పట్టణంలో షాపింగ్ మాల్స్, సూపర్ మార్కెట్స్ వీటన్నింటికీ పర్మిషన్లు ఉన్నాయా లేవా తనిఖీలు చేయాలన్నారు. అలాగే జనగామ పట్టణంలో అత్యాధునిక ఫైర్ ఇంజన్లు ఐదింటిని తెప్పించి వాటికి సిబ్బందికి ట్రెనింగ్ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. లేకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండీ.అజారుద్దీన్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, పందిళ్ల కళ్యాణి, పల్లెర్ల లలిత, బొట్ల శ్రావణ్, నాయకులు పాము శ్రీకాంత్, పోతులూరి కనుక చారి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

తొలి కాపుకే పండు బారుతున్న పత్తి పంట..!



నవతెలంగాణ-పాలకుర్తిరూరల్

ప్రస్తుతం వ్యయసాయ వాణిజ్య పంటలలో ప్రత్తి ప్రధాన పంటగా మారింది. గత రెండు దశాబ్దాల క్రితం రైతులు వాణిజ్య పంటలుగా వేరుశనగ, నువ్వులు, పెసర, ఆముదం వంటి పంటలు పండించేవారు. ఆహార పంటగా జొన్న పంట ప్రధానంగా ఉండేది. జలాశయాలు లేని మెట్ట ప్రాంతాలలో అతికొద్ది మొత్తంలో వరి పంట పండించే వారు. 2005-06 తర్వాత మన రాష్ట్రంలో హైబ్రీడ్ పత్తి పంట పండించడం వాడుకలోకి వచ్చింది. ప్రారంభంలో అతి సాధారణ చెలక భూములలో కూడా ఐదు నుంచి ఆరు క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చేదని రైతులంటున్నారు. వ్యవసాయంలో ప్రత్యామ్నాయంగా వేరే వాణిజ్య పంట లేక పోయే సరికి ప్రతి సంవత్సరం పత్తి వేయడం వల్ల దిగుబడి తగ్గుతూ వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు.

ఆకు పండు పారిపోతుంది.


లక్కం ఉప్పలయ్య, రైతు బమ్మెర



గతంలో ప్రతి పంట రెండు, మూడు కాపులు వచ్చేది. ప్రస్తుతం ఒక్క కాపు రాగానే ఆకు అంతా పండు పారి పోతుంది. నీటి సాగు సౌకర్యం లేని ప్రాంతాల్లో ఇటువంటి ప్రభావం ఎక్కువగా ఉంది. పత్తి విత్తనాలలో కూడా రకరకాల కంపెనీలు రావడంతో అందులో నకిలీ విత్తనాలు ఏవో తెలువక రైతులు మోసపోతున్న పరిస్థితి నెలకొంటుంది. దీనివల్ల ఎకరాకు మూడు, నాలుగు క్వింటాళ్లకు మించి దిగుబడి రావడం లేదు. ప్రభుత్వం నకిలీ విత్తనాల కంపెనీలను గుర్తించి అరికట్టాలి.

అధిక మోతాదులో యూరియా వాడకం వాతావరణ ప్రభావం వలననే..

లకావత్ వెంకన్న, దేశ్ పాండే స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి, పాలకుర్తి



రైతులు సమపాళ్లలో రసాయనక ఎరువులు వాడక పోవడం వల్ల ఎక్కువ మోతాదులో యూరియానే వాడడం వల్ల ప్రత్తి లో ఎండు తెగులు వస్తుంది. యూరియా ఎక్కువ మోతాదులో వాడడం వల్ల ప్రత్తి మొక్క ఇతర పోషకాలను తీసుకోలేక పోతుంది. దేశ్ పాండే స్వచ్ఛంద సంస్థ ద్వార ప్రత్తి పంట వేసే రైతులకు ఎప్పుడు సలహాలు సూచనలు ఇస్తూనే ఉంటుంది.

జీవ నియంత్రణ పద్ధతి ఆచరణ లోపం..

ఆర్.శరత్ చంద్ర, వ్యవసాయ శాఖాధికారి, పాలకుర్తి



ట్రైకోడెర్మ్ అనే పొడి మందు ద్వారా విత్తన శుద్ధి చేయడం వల్ల కొన్ని తెగుళ్లను నివారించవచ్చు.ముఖ్యంగా ఆకుకుళ్ళు, వేరుకుళ్ళు, చేను వడలి పోవడం వంటి తెగుళ్లను విత్తన శుద్ధి చేయడం వల్ల పంటలను రక్షించుకోవచ్చు. ' కాపర్ ఆసిడ్' ను లీటరు నీటిలో రెండు మి.లీ. చొప్పున నీటిలో కలిపి తెగుళ్ల సోకిన మొక్కల మొదల్లో నీరు పోసినను, తెగులు సోకిన పంట మొక్కలను సంరక్షించుకోవచ్చు. రైతులు పంట సశ్యరక్షణ పద్ధతులు, ఇతర సమాచారం కొరకు సమీపం లో గల వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి ద్వారా సమాచారం పొందవచ్చు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

తహసీల్దార్ శ్రీనివాస్

నవతెలంగాణ-పాలకుర్తి



ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని తొర్రూరు సొసైటీ చైర్మన్ గోనే మైసరెడ్డి, తహసీల్దార్ పొట్ట బత్తుల శ్రీనివాస్ తెలిపారు. ఐకెపి ఆధ్వర్యంలో మండలంలోని పెద్ద తండా బి గ్రామపంచాయతీలో, తొర్రూరు సొసైటీ ఆధ్వర్యంలో ఈరవెన్ను గ్రామంలో వేర్వేరుగా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2320, బి గ్రేడ్ ధాన్యానికి 23 వందలతో పాటు సన్న రక ధాన్యానికి ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లిస్తుందని తెలిపారు. ధాన్యం తేమశాతం 17 కు మించరాదని,ఆరబెట్టిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పెద్ద తండా కే తాజా మాజీ సర్పంచ్ జరుపుల మోజీ బాలునాయక్, తాజా మాజీ ఉపసర్పంచ్ నునావత్ హరిలాల్ నాయక్, ఏపీఎం పిట్టల నరేందర్, ఆర్ఐ రాకేష్, తొర్రూరు సొసైటీ సీఈవో మాసంపల్లి రణధీర్, తీగారం మాటే సర్పంచ్ పోగు శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్‌తో పాటు రైతులులు పాల్గొన్నారు.

ఝాన్సీరెడ్డిని పరామర్శించిన జర్నలిస్టులు

నవతెలంగాణ-పాలకుర్తి



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో ఓ ప్రైవేటు కార్యక్రమంలో వేదిక కూలి కాలు విరిగి తీవ్ర గాయాలతో హైదరాబాదులో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిని ప్రెస్ క్లబ్ పాలకుర్తి జర్నలిస్టులు సోమవారం పరామర్శించారు. శ్రీసోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ప్రసాదాన్ని అందజేశారు. ఆరోగ్యం పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈకార్యక్రమంలో పెస్ క్లబ్ అధ్యక్షుడు గుగులోతు దేవోజీ, కార్యదర్శి ఎండి పాష, గౌరవ అధ్యక్షులు చిట్యాల యాకయ్య, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కమ్మగాని రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు చిగురాల ఎల్లయ్య,, కొండపర్తి విష్ణుమూర్తి, సహాయ కార్యదర్శి కత్తుల యాకయ్య, సలహాదారులు రాపోలు రాంబాబు, మామిండ్ల సోమయ్య, ఎడవెల్లి సోము, గజ్జి రాజు, దాసరి యాకయ్య, జర్నలిస్టులు చిట్యాల మధు, రాపోలు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కారాలు చూపాలి



కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజావాణిలో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కార చర్యలు చూపాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. పాలకుర్తి మండలం వల్మిడి గ్రామ మత్స్య కార్మిక కుటుంబానికి చెందిన గంట కవిత తన భర్త ప్రభాకర్ ప్రమాదవశాత్తూ మరణించాడని, తన భర్త వల్మిడిలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో సభ్యత్వం కలిగి ఉన్నాడని, తన కుటుంబ పోషణ భారంగా మారడంతో ప్రభుత్వం ద్వారా రావాల్సిన ఇన్సూరెన్స్ డబ్బులను ఇప్పించి, అదే సహకార సంఘంలో సభ్యత్వం ఇప్పించాలని వినతి పత్రం అందజేశారు. రాజవరం గ్రామం చిల్పూర్ మండలానికి చెందిన బైరగోని రాజేశ్వరి తన భర్త లక్ష్మయ్య 2020 వ సంవత్సరంలో మరణించాడని, తనకి వితంతు పెన్షన్ మంజూరు చేయాలని వినతి పత్రం ఇచ్చారు. శాతపురం గ్రామం పాలకుర్తి మండలానికి చెందిన బైరెల్లి శ్రీను తన కుమార్తె లాస్యకి సాంఘిక సంక్షేమ హాస్టల్ పాలకుర్తిలో 7వ తరగతి చదవడానికి సీటు ఇప్పించాలని కోరారు. వంగాలపల్లి గ్రామం చిల్పూర్ మండలానికి చెందిన వీరవరం రాజిరెడ్డి బిల్డింగ్ పర్మిషన్ (తెలంగాణ స్టేట్ బిల్డింగ్ పర్మిషన్ అప్రూవల్ అండ్ సెల్ఫ్ సర్టిఫికేషన్ సిస్టమ్) కొరకు అప్లై చేసుకున్నారు. దానిని పరిశీలించి పర్మిషన్ ఇప్పించ వలసిందిగా కలెక్టర్‌ను కోరారు. ఈకార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యూనిట్ 2 సుశీల, ఆర్‌డీవోలు వెంకన్న కొమురయ్య కలెక్టరేట్ ఎఓ మన్సూరి, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా నేటి ప్రజావాణిలో 38 మంది వివిధ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు చేసుకున్నట్లు కలెక్టర్ వివరించారు.

ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బంధీగా చేపట్టాలి

కలెక్టర్ రిజ్వాన్‌భాషా షేక్

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బంధీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. ప్రభుత్వ పథకాలకు ఉపయోగకరంగా మారే సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ తదితర అంశాల కు సంబంధించిన వివరాలను సేకరించేందుకు జిల్లా లో కసరత్తు పూర్తి అయ్యిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్‌తో కలిసి జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ రివ్యూ తీసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ సర్వేను అధికారులు సమర్థవంతం గా నిర్వహించాలన్నారు. ఈ సర్వే కోసం ప్రతీ 150 కుటుంబాలకు ఒక ఎన్యూమేరేటర్, డేటా ఆపరేటర్ ను నియమించామన్నారు. అలాగే 10 మంది ఎన్యూమేరేటర్ లకు ఒక సూపరవైజర్, ప్రతి మండలానికి 4 నోడల్ అధికారులు ఉంటారని, మండల నోడల్ అధికారులను మానిటరింగ్ చేసేందుకు జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను నియమించామన్నారు. ప్రభుత్వం నిర్దేశించే ప్రశ్నావళి (ఫామ్)కి అనుగుణంగా ప్రతి కుటుంబ సామజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ తదితర అంశాల కు సంబంధించిన పూర్తి వివరాలను ఫార్మాట్



లో పొందుపరచాలన్నారు. ఎన్యూమరేటర్, డేటా ఆపరేటర్ లు తీసుకున్న వివరాలను నోడల్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అలాగే ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే వివరాలు నమోదు అవుతున్నాయా లేదా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించే గడువు లోగా సర్వే పూర్తి అయ్యేలా ఎన్యూమారేటర్‌లు, డేటా ఆపరేటర్ లు తగు శిక్షణ తీసుకోని సిద్ధం గా ఉండాలన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు సుహాసిని, సుశీల, ఆర్‌డీవోలు కొమురయ్య, వెంకన్న, కలెక్టరేట్ ఏవో మన్సూరి, అన్ని మండలాల తహసీల్దార్‌లు, ఎంపీడీఓ లు పాల్గొన్నారు.

తెలంగాణపై మాట్లాడే హక్కు బీజేపీకి లేదు





కాంగ్రెస్ పార్టీ బలోపేతమే అందరి లక్ష్యం

మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పనికట్టుకుని, పదినెలలు దాటని కాంగ్రెస్ రాష్ట్రప్రభుత్వంపై దాడి చేస్తున్నాయని, తెలంగాణపై మాట్లాడే హక్కు బీజేపీకి లేదని, ఏంబరగపెట్టారని, పదేండ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం, నరేంద్ర మోడీ రాష్ట్రానికి ఏమిచ్చిందని, అదనంగా ఏమైనా నిధులిచ్చారా..? ప్రాజెక్ట్ ఇచ్చిందా..? విశ్వవిద్యాలయం..? రైల్వే కోచ్ ఫ్యాక్టరీ..? కాజీపేటను రైల్వే డివిజన్ చేశారా..? ఏముఖం పెట్టుకొని విమర్శలు చేస్తున్నారో అర్థం కావడంలేదని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధ్వజమెత్తారు. సోమవారం చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో పీఏసీఎస్ ఛైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్యతో కలిసి వెంకటాద్రిపేట గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ముందుగా డివిజన్ కేంద్రంలో గిరి మోటార్స్ నిర్వాహకులు మెకానిక్ యాదగిరి ఎలక్ట్రిక్ బైక్ షోరూంను ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .కాలుష్య రహితం, వాతావరణ హాని కలిగించని రీతిలో ఎలక్ట్రిక్ వాహనాలు దోహద పడతాయన్నారు. డీజిల్ రైళ్లకు బదులుగా ఎలక్ట్రిక్ రైళ్లను తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నదని, పోయిన ప్రభుత్వం రూ .7లక్షలకోట్ల అప్పుల్లో మిగిల్చిందని ఆరోపించారు. రాష్ట్రంపై ఈ ప్రాంత బీజెపి పార్టీ పెద్ద నాయకులు విమర్శలు చేయడం సరికాదని, కేంద్రంలో పలుకుబడి ఉండి, చేతనైతే తెలంగాణ కోసం రూ. 50వేల కోట్ల నిధులు తెచ్చి మాట్లాడితే బాగుంటుందన్నారు. ఒక్క రూపాయి సహాయం చేయకుంటా ఇష్టారీతిన మాట్లాడడం సబబు కాదన్నారు. రూ.7 లక్షల కోట్ల అప్పు చేసి, రాష్ట్రాన్ని విచ్చలవిడిగా దోచుకున్న బీఆర్ఎస్ పెద్దల తప్పులు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని కాగా ప్రజల ముందు భయపడుతున్నారన్నారు. రైతులకు అండగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనతో రాష్ట్రవ్యాప్తంగా అనేక గ్రామాల్లో పెద్దఎత్తున ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మార్కెట్ కమిటీలు, ఐకెపి, పీఏసీఎస్, రైతుమిత్ర, ఓడిసిఎంఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రైతు పండించిన పత్తి కొనుగోలు కేంద్రాలు కూడా సీసీఐ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో శివునిపల్లి, రాజవరం గ్రామాల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు రైతులు పాటించాలని కోరారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం పొందుపరిచిన విధంగా సన్నాళ్లకు ఎకరాకు అదనంగా రూ. 500 బోనస్ ఇస్తుందన్నారు. . గతంలో తూకాల విషయంలో రైతుల ఇబ్బంది పడ్డారని, రైస్ మిల్లర్లు అడ్డగోలుగా దండుకున్నారనే అపవాదు ఉందని, ఈసారి అలా జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తెచ్చే ధాన్యానికి అనుగుణంగా గన్నీబ్యాగులు, టార్పాలిన్లు సేకరించుకోవాలని, ప్రస్తుతం వాతావరణ మార్పులు విచిత్రంగా ఉన్నాయన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గుర్తెరిగి, రైతులను రుణవిముక్తులను చేయాలని రూ. 2లక్షల ఋణమాఫీ చేశారని, ఇప్పటికే 23 లక్షల రైతులకు, రూ.18 వేల కోట్ల రుణమాఫీ చేశారని, మరొక మూడు లక్షల మంది రైతులు బ్యాంకుల్లో ఇచ్చినటువంటి వివరాలు సరిగ్గా లేనికారణంగా రుణమాఫీ జరగలేదని, వ్యవసాయ శాఖ అందరి రైతుల వివరాలు సేకరించిందని, మిగిలిన రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. అంతకుమించి రుణం తీసుకున్న రైతులకు డిసెంబర్ 9, 2024 నాటికి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీని పూర్తిస్థాయిలో నిలబెట్టుకుంటుందని తెలిపారు. పల్లగుట్టవాసి, చిల్పూర్ గుట్ట దేవస్థాన మాజీచైర్మన్, జిల్లా నాయకులు పొట్లపల్లి శ్రీధర్ రావు తనను సంప్రదించారని, పల్లగుట్ట గ్రామం తనకు అభిమానమన్నారు. జాతీయ ప్రధాన రహదారి నుంచి పల్లగుట్ట గ్రామానికి వచ్చే రహదారి వెడల్పు చేపట్టాలని, గ్రామంలో సీసీ రోడ్లు చేపట్టాలని ప్రతిపాదనలు కావాలని వచ్చినట్లు త్వరలోనే ఆ పనులకు మంజూరీలు తెచ్చి పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ సరస్వతి, మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్లపల్లి శ్రీధర్ రావు, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, చిర్ర నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి, ఆవైశా జిల్లా ఉపాధ్యక్షులు మంతెన లవకుమార్, ఎన్నకూస కుమార్, కందుల రఘుపతి, దేవి తిరుపతి రెడ్డి, రాజమహేందర్ రెడ్డి, ఇన్‌ఛార్జ్ డీపీఎం కవిత, ఏపీఎం రమేష్, డైరెక్టర్లు చింత ఎల్లయ్య, కిషన్ రెడ్డి, యాకయ్య ఉమ్లా నాయక్, యశ్వంత్, ఏఓ. నసీరుద్దీన్, మండల అధ్యక్షులు గడ్డమీది సురేష్, నాయకులు భూక్య స్వామి నాయక్, లింగారెడ్డి, బాలరాజు, పోలేపల్లి రంజిత్ రెడ్డి, జక్కుల రాజయ్య ఏఈఓ నర్సింహ, వినయ్, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చీటాకోడూర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్ ప్రారంభించారు. సహకార సంఘం పరిధిలోని జనగామ మండలం ఎర్రగొల్లపహాడ్ గ్రామంలో ఏర్పాటుచేసిన ఈధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదే గ్రామానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ చిర్ర శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈసదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతు క్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కోరుకుంటుందని, అందుకోసం అహర్నిశలు కషి చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఏర్పడినప్పట "నుండే రైతు పక్షపాతిగా పేరు పొందిందన్నారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, పీఏసీఎస్ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బైరగొని చంద్రంగౌడ్, వంగాల రేణుక శంకర్, మాజీ సర్పంచ్, చీటాకోడూర్ ఎంపీటీసీ మెరుగు బాలరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిర్ర సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని సద్వినియోగం చేసుకోవాలి

ఎంఎంసీ చైర్ పర్సన్ లావణ్యశిరీష్ రెడ్డి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి అన్నారు. మండలంలోని పాంనూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని తహశీల్దార్ వెంకటేశ్వర్లుతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగం తరపున సన్న వడ్లు పండించిన ప్రతీ ఎకరాకు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు రైతులు పడకుండా ఉండాలంటే తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు అధికార ప్రతినిధి కేశిరెడ్డి లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షుడు శిరీష్ రెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, డైరెక్టర్లు బాబు, ఏపీఎం కుమారస్వామి, ప్రజాప్రతినిధులు కోతి రాములు, కరుణాకర్ రెడ్డి, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు ఉపాధ్యాయ సంక్షేమమే ధ్యేయం

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



విద్యారంగ సమస్యలు, ఉపాధ్యాయ సంక్షేమమే ధ్యేయంగా టీఎస్ యూటీఎఫ్ పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కాను గంటి రంజిత్ కుమార్ అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల మహాసభ జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన ఏడాది కావొస్తున్నా ఉపాధ్యాయ కరువుభత్యం ఆరుబకాయిలు, నూతన వేతన సవరణ సిఫార్సుల అమలు ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం ఓకె విడత బకాయి విడుదల సరికాదన్నారు.ఉపాధ్యాయులకు బకాయిపడ్డ ఆరు విడతల కరువు భత్యాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే ఏడాది మార్చిలో జరుగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఈపర్యాయం సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డినే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ బలపరుస్తూ పోటీలో నిలిపిందన్నారు. ఉపాధ్యాయ సంక్షేమం కోసమే అవిరాలంగా పాటుపడిన నర్సిరెడ్డినే గెలిపించాలని కోరారు. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కోశాధికారి తాడూరి సుధాకర్, ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ వ్యవహరించగా మండల శాఖ ఎన్నికలు నిర్వహించారు. 2024-25 విద్యా సంవత్సరానికి అధ్యక్షులుగా కోరుకొప్పుల రాజు, ఉపాధ్యక్షుడుగా మహ్మద్ సలావుద్దీన్, ఉపాధ్యక్షురాలిగా డీ.శ్యామల, ప్రధాన కార్యదర్శిగా ముడిదె రాము, కోశాధికారిగా మడికంటి పూర్ణచందర్, కన్వీనర్‌గా తోట కిరణ్‌లు ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, గుగులోత్ ఫకీర్ దాస్, కోరుకొప్పుల రాజు, ముడిదె రాము, తాళ్లపల్లి నీలకంఠం, మహ్మద్ సలావుద్దీన్, మడికంటి పూర్ణచందర్, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి దారి కల్పించాలి

కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్ళే దారిని చుట్టు పక్కల వారు కబ్జా చేశారని, అంగన్‌వాడీ కేంద్రానికి దారి కల్పించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రానికి గత రెండు సంవత్సరాలుగా దారి మూసి వేయడంతో అంగన్‌వాడీ కేంద్రం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ పక్కల వాళ్ళు స్థలాన్ని కబ్జా చేసి దారిని మూసివేశారు. దీంతో రెండు సంవత్సరాల కాలంగా అంగన్‌వాడీ సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈవిషయంపై మండలంలోని ఎంపీడీవో, ఎమ్మార్వో గ్రామపంచాయతీ వారికి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు స్థానికులు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు ఏదునూరి వీరయ్య రాగల ఉపేందర్, ఎడ్ల రాజు, కిమిడి వెంకటేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

నేడు డయల్ యువర్ డీఎం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఆర్టీసీ జనగామ డిపోకు సంబంధించిన సమస్యలు, సౌకర్యాలపై మంగళవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిపో మేనేజర్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎం ఎస్.స్వాతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిపో పరిధిలోని ప్రజలు ప్రయాణికులు విద్యార్థులు 9959226050 ఫోన్ నంబర్ లో సంప్రదించాలని ఆమె కోరారు.

ధ్యానం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ-లింగాలఘనపురం

వ్యవసాయ శాఖ అధ్వర్యంలో సోమవారం మండలం లోని జీడికల్, సిరిపురం, నాగారం గ్రామలలో ఐకేపీ సెంటర్ ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్ సోమవారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు (శివకుమార్) పాల్గొని మాట్లాడారు. రైతులు దళారీలను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధ్యానం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆయా సంబంధిత అధికారులు ఆయా గ్రామాల రైతులు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్‌రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నీలం మోహన్ , శ్రీలతరెడ్డి , జీడికల్ దేవస్థానం కమిటీ చైర్మన్ ఏలే మూర్తి , జిల్లా నాయకులు దామెర నాగరాజు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆంజనేయులు, మండల యూత్ అధ్యక్షులు సంపత్ ,మండల్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవరాయ రాజు, రాష్ట్ర నాయకులు పిట్టల రాజు, జీడికల్ గ్రామశాఖ అధ్యక్షులు కొండబోయిన రాజు, రామచంద్రగూడెం అధ్యక్షులు మల్లారెడ్డి , సిరిపురం గ్రామశాఖ అధ్యక్షులు ఎంగిలి సత్యనారాయణ, నాగారం గ్రామశాఖ అధ్యక్షులు మీదేపాక నాగేష్, కొండబోయిన మహేష్, శాపురం నరేష్, కొండబోయిన రమేష్, జీడికల్ దేవస్థానం డైరెక్టర్లు కొండబోయిన సంపత్, ఐలేష్, రాజు, బీరం లక్ష్మారెడ్డి, సురేందర్‌రెడ్డి, నెల్లుట్ల గ్రామశాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ , పీఏసీఎస్ డైరెక్టర్ కష్టారెడ్డి , యువజన నాయకులు గంగాధర్, ప్రభాకర్, నవీన్, అస్లాం , మాజీ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు ఆయా గ్రామశాఖ అధ్యక్షులు, యువజన నాయకులు, అనుబంధాల సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తల్లికి తలకొరివి పెట్టిన కూతురు

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి గ్రామానికి చెందిన గాదెపాక కనకమ్మ అనారోగ్యంతో మతి చెందడంతో సోమవారం గాదెపాక వెంకటమ్మ తల కొరివి పెట్టడంతో స్థానికులు కన్నీరు మున్నీరై విలపించారు. గాదెపాక వెంకటమ్మకు కుమారులు లేకపోవడంతో వెంకటమ్మ తలకొరివి పెట్టిందని స్థానికులు తెలిపారు. ఈకార్యక్రమంలో గాదెపాక భాస్కర్, గాదెపాక (రిజిస్టార్) సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
మంగళవారం అక్టోబర్ 29, 2024 www.navatelangana.com

ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడిగా చిల్ల నిరంజన్ ఎన్నిక..

టీజేయూ జిల్లా అధ్యక్షుడు పంతం సురేందర్



నవతెలంగాణ-దంతాలపల్లి

దంతాలపల్లి మండలంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం టీజేఏ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ ముఖ్య అతిథి ఆధ్వర్యంలో సమా వేశం నిర్వహించారు. ఈసమావేశంలో జర్నలిస్టులందరి సమక్షంలో ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చిల్ల నిరంజన్, గౌరవ అధ్యక్షులు గుల్ల గట్టు దాసు, పంతం సురేందర్, ప్రధానకార్యదర్శుగా, ఉడుగుల ఐలేష్ యాదవ్, ఉపాధ్యక్షులు అనపర్తి వీరన్న, కోశాధికారి మార్క వెంకన్న, సహాయ కార్యదర్శి పంతం విజయేందర్, కార్యదర్శి మిడతపల్లి సురేందర్, కార్యవర్గ సభ్యులు కొండ వెంకన్న, గౌరవ సలహాదారు భూపతి కాశయ్య, కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులు చిల్ల నిరంజన్ మాట్లాడుతూ రిపోర్టర్లు అందరూ ఐక్యమత్యంతో ఉన్నప్పుడు మాత్రమే మన సంఘం అభివృద్ధి జరిగి, మన హక్కుల కోసం పోరాడి సాధించుకోవచ్చన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరి ధన్యవాదాలు తెలిజేశారు. అలాగే జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ కలం కార్మికులందరికి న్యాయం చేకూరేలా చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులు ఐజేయు జిల్లా నాయకులు ఎ.అశోక్, కృష్ణ, కార్యవర్గ సభ్యులు కొండ వెంకన్నలు పాల్గొన్నారు.

సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి

సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



కేసముద్రం మండల కేంద్రంలోని రైతు సంఘం, సీపీఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో వ్యవ సాయ మార్కెట్‌లోని పత్తి యార్డును సందర్శించిన అనం తరం రైతు సంఘం నాయ కులు బొబ్బల యాకూబ్‌రెడ్డి, సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లా డుతూ అకాల వర్షాలతో ఈఏడాది పత్తి దిగుబడి చాలా తగ్గిపో యిందన్నారు. మార్కెట్ లేకున్నా బయట కొనుగోళ్లు ఎక్కువయ్యాయని దీనివల్ల రైతులకు గిట్టుబాటు ధర రాకుండా పోతుందని రైతులు నష్టపోతున్నారన్నారు. వెంటనే కేసముద్రం వ్యవసాయ మార్కెట్ పరిధిలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించి పత్తి రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించాలని కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డికి సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. ఈకార్యక్రమంలో మారుతినేని పాపారావు, అల్లుగొండ సావిత్రి, నీరుటి జలంధర్, చంద వెంకన్న సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లంపేట సీఏపై అధికారుల విచారణ

రికార్డుల స్వాధీనం..

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలోని స్వయం సహాయక మహిళా సంఘం స్వాతిముత్యం సీఏ షేక్ మెహరున్నీసా పని తీరు, ఆర్థిక లావాదేవీలాపై ఆరోపణ చేస్తూ ఈనెల 13వ తేదీన మహిళా సభ్యులు సంబంధిత కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. శ్రీనిధి రుణాలు, గ్రామసంఘం లెక్కలు, బ్యాంకు ఋణాలపై కమీషన్లపై ఆరోపణలు చేస్తూ ఫిర్యాదు చేశారు. వీటిపై విచారణ జరిపి సభ్యులను మోసగిస్తున్న సీఏను తొలగించాలని తీర్మాణం చేస్తూ అధికారులకు వినతి అందించారు. ఈవిషయంపై సోమవారం జిల్లా డీపీఎం గద్దం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మరిపెడ మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ప్రాథమిక విచారణ చేపట్టారు. ఎల్లంపేట గ్రామంలోని అన్ని సంఘాల మహిళలను సీఏలను వేర్వేరుగా విచారణ చేశారు. వారి నుంచి స్టేట్‌మెంట్లు, రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక విచారణ పూర్తి చేశామని విచారణ విషయాలు ఉన్నతాధికారులకు నివేదించి తదుపరి చర్యలు తీసుకుం టామన్నారు. ఈవిచారణలో ఏపీఎం బానోతు రాములునాయక్, సీసీ రుక్మిణి, తదితరులు ఉన్నారు.

బీసీల ఐక్యతో రాజ్యాధికారం సాధిస్థాం..

రాష్ట్ర కార్యదర్శి మంజుల రాజేందర్ గౌడ్

టౌన్ అధ్యక్షుడుగా అలువాల ఉమేష్ చందర్ ఏకగ్రీవంగా ఎన్నిక

నవతెలంగాణ-మరిపెడ



బీసీల ఐక్యతతో రాజ్యాధికారం సాధిస్తామని దీని కోసం బీసీలంతా కలిసి మరో ఉద్యమానికి నాంది పలకాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంజుల రాజేందర్‌గౌడ్ అన్నారు. సోమ వారం మరిపెడ టౌన్ అధ్యక్షుడు అలువాల ఉమేష్ చందర్ అధ్యక్షతన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో కుమ్మరి సంఘం కార్యాలయంలో బీసీ రాజ్యాధికార సమితి క్షేత్ర స్థాయి నాయకత్వ కమిటీల నిర్మాణ సమావేశం జరిగింది. హాజరైన మంజుల రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ మేమెంతో మాకంత అనే నినాదంతో బీసీలు కదిలి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను మోసం చేస్తూ 10 సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని పరిపాలించగా బీసీలకు అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందని, కాని ఆప్రభుత్వం బీసీ సమీకరణ చేయకుండా అడ్డు తగులుతుందన్నారు. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు గండి వీరేందర్‌గౌడ్, పాల్గొని మాట్లాడారు. తొలుత యువ నాయకుడు అలువాల ఉమేష్ చందర్‌ను మరిపెడ మండల బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఉమేష్ చందర్ మాట్లాడుతూ నా బహుజన జాతులు ఆర్థికంగా, సామజికంగా, రాజకీయంగా వెనుకకు నెట్టేయా బడ్డారని నాబహుజన జాతుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని చట్ట సభలలో రాజకీయ రిజర్వేషన్లు మీమెంతో.. మాకంత వాటా.. అనే నినాదంతో ముందుకు సాగుతామని మా లాంటి బీసీ యువకులు అగ్రకులాల కింద పనిచేయడం మానేసి బీసీల, రాజ్యం కోసం రాజ్యాధికారం కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. వీరేందర్ మాట్లాడుతూ త్వరలో గ్రామ కమిటీల నియామకం జరుగుతుందని, బీసీ యువకులంతా ఉత్సాహంగా ముందుకు రావాలిని కోరారు. ఈకార్యక్రమంలో శామకూరి కృష్ణయ్య, ఉపాధ్యక్షుడిగా చెరుకూరి హరికృష్ణ, మరిపెడ టౌన్ అధ్యక్షుడిగా అలువాల ఉమేష్‌చందర్, మండల సెక్రెటరీ నల్లబోతు ముస్తఫాయాదవ్, టౌన్‌యూత్ అధ్యక్షులుగా వేమునూరు శ్రవణ్, సాయికుమార్ పటేల్, సాయి, బింగి రమేష్, తాళ్లపల్లి వెంకటేశ్వర్లు, నలబోతు వంశీకృష్ణ, బీసీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ తనిఖీలు..

నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రం లోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయం ఆవరణలో 2022-2023 సంవత్సరం 14వ విడత సామజిక తనిఖీల్లో అధికారులు తప్పు తడకగా నమోదు చేశారు. అట్టి వాటిని గ్రామ పంచాయితీలా వారీగా తనిఖీలు నిర్వహించగా వెలుగులోకి వచ్చాయి. గోవిందపురం రూ.28215, ఓటాయి రూ.11263, దుర్గారామ్ రూ.18488, రామన్నగూడ తండా రూ.11637, గుంజేడు రూ.28158, సాదిరెడ్డిపల్లి రూ.6742o, చెరువుముందు తండా రూ.20279, జంగవ్వనిగూడెం రూ.11965ర, గుండం గ్రామం చాలా రికవరీ చేయాల్సి వస్తుందని సామజిక తనిఖీల్లో ఆయా గ్రామ పంచాయితీ కార్యదర్శి టీఏ, ఎఫ్ఎల వద్ద నుండి రికవరీ చేయాలని డీఆర్‌డీఏ శాంత కుమారి ఆదేశాలు జారీ చేశారు. వారం రోజుల్లో చెట్లు నాటాలి, మస్టర్లపై సంతకాలు ఉండాలి, డబుల్ పేమెంట్‌లు రికవరీ చేయని పక్షంలో విధులు నుండి తొలగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎపీడీపీడీ మధుసూదన్‌రావు, అంబుడ్స్‌మెన్ డీపీసీ, ఎస్ఆర్‌పీ కొమురయ్య, పంచాయత్ కార్యదర్శులు ఉపాధి అధికారులు పాల్గొన్నారు.



ప్రజావాణి దరఖాస్తులను అధికారులు పరిష్కరించాలి



కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజావాణిలో ఇచ్చిన ప్రతి దరఖాస్తులు అధికారులు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో లిఅదనపు కలెక్టర్ (స్థానికసంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోలితో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్‌లిప్రజావాణి కార్యక్రమన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సమాచారం అందించి సమస్య పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈసోమ వారం గార్ల మండలం, పుట్టకోటబజార్‌కు చెందిన మోత్కూరి స్వరూపారాణి, తాను కొనుగోలు చేసిన ఇంటిని గ్రామపంచాయతీ రికార్డులోకి నమోదు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. కేసముద్రం మండలం, బెరివాడ గ్రామానికి చెందిన, బానోతు పద్మ తనకు రుణమాఫీ కాలేదని, రుణమాఫీ చేయుటకు దరఖాస్తు చేసుకున్నారు. నెల్లికుదురు మండలం, శ్రీరామగిరి గ్రామానికి చెందిన, ప్రశాంత్, నరేష్, కృష్ణ, ప్రవీణ్, వాస్తవ్యులు యూపీఎస్సీ స్కూల్‌కి ప్రహరీ గోడ నిర్మాణం, మౌళిక వసతులు కల్పించాలని దరఖాస్తు చేశారు. కురవి మండలం, సుదనపల్లికి చెందిన వై.చంద్రకళ, తనకు గృహజ్యోతి పథకం గ్యాస్ సబ్సిడీ రావడం లేదని పథకం అమలుకు దరఖాస్తు చేసుకున్నారు. కేసముద్రంకు చెందిన, మహమ్మద్ సర్వర్ ఖాన్, ఆసరా పెన్షన్ పథకం ద్వారా నూతన వృద్ధాప్య పెన్షన్ మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్నారు. పెద్దవంగర మండలం పోచంపల్లికి చెందిన, కోటగిరి రజిత, తన భర్త ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తూ చనిపోయారని, ఆఉద్యోగం ఇప్పించుటకు దరఖాస్తు చేసుకున్నారు. కేసముద్రంకు చెందిన పొనుగంటి విష్ణువర్ధన్, అమీనాపురం గ్రామంలో రేషన్ డీలర్ ను నియమించాలని, అంతర్గత రోడ్ల మరమ్మత్తులు, రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం, ప్రతి గ్రామంలో విలేజ్ లీగల్ సెల్ ఏర్పాటు చేయాలని, కేసముద్రంలో ప్రభుత్వ స్థలాలను పరిరక్షణకై బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజావాణిలో దరఖాస్తు చేశారు. నెల్లికుదురు మండలం, వావిలాల గ్రామానికి చెందిన గోగులసోమలింగమ్మ, తనకు బోధకాలు ఉందని పెన్షన్ ఇప్పించుటకు దరఖాస్తు చేసుకున్నారు. ఇలా తదితర విభాగాలకు చెందిన మొత్తం దరఖాస్తులు 91 వచ్చాయని, వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈప్రజావాణి కార్యక్రమంలో ఎడి ఎస్ఎల్ఆర్ నరసింహమూర్తి, డీపీవో హరిప్రసాద్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డీపీహెచ్‌వో డాక్టర్ కిరణ్‌కుమార్, ఆర్అండ్‌బీ ఈఈ బీమ్లానాయక్, డీడీ గ్రౌండ్ వాటర్ సురేష్, డీహెచ్‌వో మరియన్న, జిల్లా మైన్స్ అధికారి వెంకటరమణ, డీఎస్‌వో ప్రేమ్ కుమార్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్‌కుమార్, అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పారదర్శకత పాటించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరించాలని హౌసింగ్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు చైతన్యకుమార్ ఈశ్వరయ్య తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి హౌసింగ్ కార్పొరేషన్ హౌసింగ్ ఇంజనీరింగ్ సిబ్బంది, చైతన్య కుమార్, ఈశ్వరయ్య, అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు రెవెన్యూ, (నోడల్ అధికారులు) ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత సిబ్బందితో ప్రధానమంత్రి అవాస్ యోజన-హౌసింగ్ పథకంపై క్షేత్రస్థాయిలో ఎలా సర్వే నిర్వహించాలనే అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), నోడల్ అధికారి డేవిడ్, సంబధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈసం దర్భంగా రాష్ట్ర హౌసింగ్ ఇంజనీరింగ్ విభాగం అధి కారులు, మాట్లాడుతూ జిల్లాలో క్షేత్రస్థాయిలో ఇండ్లు లేని నిరుపేదల వివరాలను ఎలా సేకరించాలనే అంశం, పారదర్శకంగా చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శికి ఒక లాగిన్ ఐడి ఇవ్వడం జరుగుతుందని, వారు చేసిన వివరాల నమోదును ఎంపీడీవో స్థాయిలో రావడం జరుగుతుందని, వారు ఆమోదం తెలిపిన తర్వాత జిల్లా నోడల్ అధికారి సర్వే వివరాలను గుర్తిస్తా రన్నారు. ఈప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్ విధానం ద్వారా జరుగుతుందన్నారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈవో పురుషోత్తం, డీఆర్‌డీవో ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, జడ్పీ డిప్యూటీ సీఈవో నర్మద, ఎంపీడీవోలు, సురేష్ , పంచాయతీ కార్యదర్శులు సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు

హోరాహోరి పోరులో మచ్చ సురేష్ ప్యానెల్ గెలుపు

నవతెలంగాణ-తొర్రూరు



2024-26 సంవత్సరానికి గాను తొర్రూరు చాంబర్ ఆఫ్ కామర్స్‌కు సోమవారం జరిగిన ఎన్నికల్లో మచ్చ సురేష్ ప్యానెల్ ఘన విజయం సాధించింది. తొర్రూరు చాంబర్ ఆఫ్ కామర్స్‌లో మొత్తం 392 మంది సభ్యులు ఓటు హక్కు కలిగి ఉండగా సోమవారం జరిగిన ఎన్నికల్లో 372 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మూడు గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమై 4 గంటలకు ఫలితాలు వెలువడ్డాయి. ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ పంజాల ఉపేందర్ ఫలితాలను విడుదల చేశారు. అధ్యక్ష పదవికి పోటీల్లో ఉన్న మచ్చ సురేష్‌కు 275 ఓట్లు రాగా ప్రత్యర్థి అశోక్‌కు 95 ఓట్లు వచ్చాయి. 108 ఓట్ల ఆధిక్యంతో మచ్చ సురేష్ గెలుపొందారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా తల్లాడ హీరోదర్‌కు 225 ఓట్లు రాగా ప్రత్యర్థి చాకిలేల శోభన్‌కు 146 ఓట్లు వచ్చాయి. 79 ఓట్ల మెజారిటీతో హీరాధర్ గెలుపొందారు. కోశాధికారిగా చిదిరాల శ్రీనివాస్‌కు 228 ఓట్లు రాగా ప్రత్యర్థి వల్లపు మధుకు 142 ఓట్లు వచ్చాయి. రెండు ఓట్లు చెల్లనివి. 86 ఓట్ల ఆధిక్యంతో శ్రీనివాస్ గెలుపొందారు. ఈసందర్భంగా గెలుపొందిన అధ్యక్షుడు మచ్చ సురేష్ మాట్లాడుతూ చాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవానికి భంగం కలగకుండా వ్యాపారస్తులకు అండగా ఉంటూ సంఘ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని తెలిపారు.

చిన్నగూడూరులో.. అదుపుతప్పుతున్న శాంతిభద్రతలు..!

చోద్యం చూస్తున్న రక్షకభట నిలయం
నిత్యం ఘర్షణలతో కొట్టుమిట్టాడుతున్న వర్గ విభేదాలు
జోరుగా బెల్లం, పీడీఎస్ బియ్యం, అనుమతి లేని ఇసుక రవాణా..
పూర్తిస్థాయిలో విఫలమైన లా అండ్ ఆర్డర్



నవతెలంగాణ-చిన్నగూడూరు

అదొక రక్షక భట నిలయం, శాంతి భద్రతలకు నిలయం. మరి అలాంటి నిలయం నేడు చిన్న గూడూరు పోలీస్‌స్టేషన్ భిన్నంగా మారింది. ప్రజలతో మమేకమై, అన్ని వర్గాలతో కలుపుగోలు వుగా ఉండాల్సిన ఆఎస్‌హెచ్‌ఓ పూర్తిగా ముడుపులు చెల్లించేవారికి వత్తాసు పలుకుతూ తీవ్ర విమర్శలకు గురవుతుంది. పోలీస్‌స్టేషన్ ప్రారంభమైన రోజునుంచి ఆమధ్య వరకు మండల కేంద్రంలోని సీసీ కెమెరాలు ఉండేవి. ప్రస్తుతం అవి పని చేయ డం లేదు. మొన్నటికి మొన్న మండల కేంద్రంలో స్థానిక గౌడబజార్‌లో ఒంటరిగా ఒక వృద్ధుడిని బెదిరించి దుండగులు సొమ్మును కాజేచేశారు. ఇంతవరకు కూడా దుండగులను పట్టుకోవడం జరగలేదని బాధితులు ఆవేదన చెందుతున్నారు. నివురు గప్పిననిప్పులా గ్రామాల్లో ముఠా తగాదాలు జోరుగా సాగుతున్నా స్థానిక పోలీస్ అధికారి పట్టించుకోకపోవడం ఏమిటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండల కేంద్రంలో, ఉగ్గంపల్లి, జయ్యారం గ్రామాల్లో అల్లర్లు జరుగుతున్నా చూసి చూడనట్లు ఉండడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ కేసులు పెట్టినా తనకు ముడుపులు చెల్లించిన వారిని వదిలి అమాయకులపై పోలీస్‌స్టేషన్‌లో కేసులు పెట్టడం ఏంటని ప్రజలు గుసగుసలాడుతున్నారు. మండల కేంద్రంలోని ఉగ్గంపల్లి గ్రామంలో దసరా రోజు జరిగిన అల్లర్లకు అసలైన దోషులను వదిలి, మహిళలపైన మరికొంత మందిపైన కేసు బనా యించడం వివాదాస్పదంగా మారింది. ఇసుక మాఫియా, రేషన్ బియ్యం, పటిక బెల్లం, తదితర బ్లాక్‌దందాలు జోరుగా కొనసాగుతున్నా స్థానిక పోలీస్ అధికారి నిమ్మకునీరెత్తినట్లు వ్యవ హరిస్తున్నారు. రాత్రింబవళ్ళు ఇసుక ట్రాక్టర్లు అడ్డు, అదుపు లేకుండా పోయింది. సమాచారమిస్తే ఏదో చూసి నామ మాత్రంగా పెట్రోలింగ్ ఉంటుంది. ఇక రాత్రుల్లో గస్తీ చేయవలసిన పోలీస్ యంత్రాంగం గాడ నిద్రలో ఉంటుందని, ప్రభుత్వం పోలీస్ రక్షణ కొరకు వాహనాలు ఏర్పాటు చేయగా అవి ఎప్పుడు పోలీస్ స్టేషన్ ముందు ఉత్సాహ విగ్రహల్లాగానే ఉంటున్నాయని దీంతో అసాంఘిక కార్యకలాపాలు, దొంగతనాలు, నల్ల బెల్లం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా కొనసాగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. తక్షణమే తమ మండలం నుంచి స్థానిక ఎస్‌హెచ్‌వోను బదిలీ చేసి శాంతి భద్రత విషయంలో సమర్థవంతమైన మంచి నైపుణ్యత కలిగిన పోలీస్ అధికారిని నియమించి అక్రమ ఇసుక రవాణా, నల్ల బెల్లం, పీడీఎస్ బియ్యం, మండలంలోని అసాంఘిక చర్యలు లేకుండా నివారించేందుకు జిల్లా ఎస్పీ స్పందించాల్సిన ఆవశ్యకత ఉందని మండల ప్రజలు బాహటంగానే చర్చించుకుంటున్నారు.

ఉపాధ్యాయ కొలువు సాధించిన గిరిజన యువకుడి కి ఘన సన్మానం

టీచర్ కొలువు సాధించడం వెనుక కుటుంబ సభ్యుల కృషి అభినందనీయం

సీపీఐ(ఎం) డివైఎఫ్ఐ, రెడ్ స్టార్ యూత్ కమిటీల అధ్వర్యంలో అభినందన సభ



నవతెలంగాణ-గార్ల:

పేద గిరిజన కుటుంబానికి చెందిన గుగులోత్ కిరణ్ ఇటీవల డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయునిగా ఉద్యోగం పొంది చిన్నతనం లోనే చదువుకున్న పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించడం అభినందనీయమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అలువాల సత్యవతిలు అన్నారు. మండల ంలోని పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గుగులోత్ కిరణ్ ఉపాధ్యాయునిగా డీఎస్సీలో ఉద్యోగం పొందడంతో స్థానిక పాఠశాలలో విరామ సమయంలో సోమవారం కిరణ్‌తో పాటు తల్లిదండ్రులు భద్రు-సక్కమ్మ, తమ్ముడు శ్రీకాంత్‌లను శాలువతో సీపీఐ(ఎం) శాఖ, డివైఎఫ్ఐ,రెడ్ స్టార్ యూత్ కమిటీల అధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. శాఖ కార్యదర్శి వంగూరి కొండయ్య అధ్యక్షతన నిర్వహించిన అభినందన సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ చిన్నతనం నుండి కష్టపడుతూ కూలీ పనులకు వెళుతూ కిరణ్ పట్టుదలతో చదివి ఉపాధ్యాయుడిగా నియమితులు కావడం పలువురికి ఆదర్శనీయమన్నారు. ఈకార్యక్రమంలో ఆయా కమిటీల సభ్యులు వంగూరి వెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి, వి.పద్మ,ె క.బాల, బి.నరేష్, వి.మహేష్, ఎం.బిట్టు, ఎం.ప్రసాద్, గ్రామపెద్దలు బి.అప్పిరెడ్డి, కె.కొండయ్య, డి.శ్రీనివాస్, పాఠశాల హెచ్‌ఎం జి.భాస్కర్, ఉపాధ్యాయులు, అంగనవాడీ టీచర్లు, మహిళలు తదితరులు ఉన్నారు.

రోడ్లు మరమ్మతులు చేయాలని మంత్రి ఎంపీలకు వినతి

నవతెలంగాణ-గూడూరు



మండల కేంద్రంలోని చంద్రుగూడెం, లైన్‌తండా, వంపుతండా, భీమునిపాదం, సీతానాగారం గ్రామానికి వెళ్ళే రోడ్డుని మర మత్తులు చేయాలని మహబూబాబాద్ పార్ల మెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్‌కు బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షుడు కత్తి స్వామి, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యాకుబ్ పాషాలు సోమవారం వినతిపత్రం అంద జేశారు. వెంటనే స్పందించిన ఎంపీ బలరాం నాయక్ రోడ్డు, భవ నాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దగ్గరికి తీసుకెళ్ళి మరమ్మత్తులలు చేయిస్తామని హామీ ఇచ్చారు. వీరి వెంట మండల యువజన కాంగ్రెస్ నాయకుడు మూడు మహేష్‌లుఉన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే మురళీనాయక్ పరామర్శ..

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త అరేం రాములు, అయోధ్య పురం గ్రామానికి చెందిన కొరవి వెంకన్నలు మృతిచెందగా వారి కుటుంబాలను మహబూ బాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్, డీసీసీబీ జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డిలు పార్థివ దేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరివెంట సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు జమ్ముల హేమలతతారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకన్న, నాయకులు శ్రీపాల్‌రెడ్డి, వాంకుడోత్ కొమ్మాలు, మాదాసు రమేష్, ముక్తేశ్వర్‌గౌడ్ లు ఉన్నారు.

డీఎస్పీగా కృష్ణ కిషోర్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాబాద్ జిల్లా తొర్రుర్ డిఎస్పీగా కృష్ణ కిషోర్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డీఎస్పీ టి.కృష్ణ కిషోర్. ఇక్కడ పనిచేస్తున్న సురేష్ బదిలీపై వెళ్లగా వనపర్తి డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న కృష్ణ కిషోర్ బదిలీపై వచ్చారు.

ఆర్డీవోగా గణేష్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా గుంటపల్లి గణేష్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న నరసింహారావు ఖమ్మం ఆర్డీవోగా బదిలీ కాగా ఖమ్మం ఆర్డీవో గా పని చేస్తున్న గణేష్ తొర్రూర్‌కు బదిలీపై వచ్చారు.

పబ్బతి వెంకటయ్య పార్థివదేహానికి ఎమ్మెల్యే మురళీనాయక్ నివాళి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండల కేంద్రంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు దయాకర్ బావ పబ్బతి వెంకటయ్య (75) మరణించడంతో వారి పార్థివ దేహా నికి మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్, డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డిలు నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలు ఆదుకుంటుందని, మనో ధైర్యంతో ముందుకెళ్లాలని, అధైర్య పడవద్దని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు నూకల వేంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్‌రెడ్డి, ఉప్పరపల్లి మాజీ ఎంపీటీసీ కందాల కృష్ణమూర్తి, తండ వెంకటేశ్వర్లు, అడప రమేష్, బండారు శంరకయ్య, సుధగాని కృష్ణమూర్తి, దొమ్మటి రాజు, అధ్యక్షులు, యూత్ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామనాయకులు, కుటుంబ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తండా హరీష్‌గౌడ్‌కు రొట్టమాకురేవు అవార్డు ప్రధానం

నవతెలంగాణ-గూడూరు



గూడూరు మండల కేంద్రానికి చెందిన డాక్టర్ తండ హరీష్ రొట్ట మాకు రేవు కవిత్వ అవార్డును హైదరాబాదులోని రవీంద్ర భా రతిలో ఆదివారం అందుకున్నారు ఈఅవార్డులను కవిత్వమే శ్వాసగా జీవిస్తున్న కవి యాకూబ్, శిలా లోలిత ప్రతి సంవత్సరం అందజేస్తున్నారు. ఈఅవార్డులలో భాగంగా కేఎల్ నరసింహారావు అవార్డును తండ హరీష్‌గౌడ్ రాసిన 'గాలిలేనిచోట' కవితా సంపుటికి ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా కవి శివారెడ్డి, సభాధ్యక్షులుగా ప్రసేన్, విమర్శకులు గుంటూరు లక్ష్మీనరసయ్య, వివిధ ప్రాంతాలనుంచి విచ్చేసిన సాహితీ మిత్రులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టీపీయూస్ రాష్ట్రశాఖ పిలుపు మేరకు సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసం దర్భంగా కేసముద్రం మండల తపస్ శాఖ టీపీయూస్ ఆధ్వర్యం లో కేసముద్రం మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ బాబుకి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో తపస్ మానుకోట ఉపాధ్యక్షులు సోమ సంతోష్, కేసముద్రం మండల శాఖ అధ్యక్షలు మండల రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, ఉపాధ్యాయులు వెలమల భాస్కర్‌రావు, నర్సయ్యలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-ఇనుగుర్తి



ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తాపస్) జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నరసయ్య చారి, ఇనుగుర్తి మండల అధ్యక్షుడు సామల రమేష్ ఆధ్వర్యంలో మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ నరసింహారావుకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన స్ఫూర్తితో సమస్యల సాధన కోసం ఉద్యమమే అసలైన మార్గమని తెలియజేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను త్వరగా మంజూరు చేయాలని, పీఆర్‌సీని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో తాపస్ జిల్లా కోశాధికారి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా టపాసుల విక్రయాలు చేస్తే చర్యలు

నవతెలంగాణ-ఇనుగుర్తి



పోలీసుల అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా మండలంలో అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయాలు జరిపినా అటువంటి వారిపై చర్యలు తప్పవని కేసముద్రం ఎస్సై మురళీధర్‌రాజ్ సూచించారు. ఈసంద ర్భంగాఎస్సై సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈక్రమంలో ఎస్సై మాట్లాడుతూ ప్రమా దాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విక్రయించాలని, చట్టం సూచించిన నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. పోలీస్ శాఖ ద్వారా అనుమతులు పొందిన వారు దుకాణాలు ఏర్పాటు చేసుకుని టపాసుల విక్రయాలు చేయాలన్నారు. దీపావళి పండుగ రోజు టపాసులు కాల్చే సమయంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ప్రమాదం చోటు చేసుకున్నా అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ -100 లేదా డయల్ 112 కి గాని లేదా సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు గాని సమాచారం అందించాలని, సమాచారం చేరవేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, మండలంలోని టపాసుల విక్రయదారులందరూ నిబంధనలన్ని తప్పక పాటించాలన్నారు.

దేవుని గుట్ట అభివృద్ధి పనుల పరిశీలన

నవతెలంగాణ-ములుగు

జిల్లాలోని ములుగు మండలం కొత్తూరు సమీపంలోని దేవునిగుట్టపై జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, ములుగు అటవి క్షేత్రాధికారి డోలి శంకర్, అటవీ శాఖ అధికారులు సిబ్బంది సోమ వారం పరిశీలించారు. దేవుని గుట్టపై జరుగుతున్న పనులను పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసింహస్వామి దేవునిగుట్ట పాలకమండలి హాజరై డీఎఫ్ఓను మర్యాద పూర్వకంగా కలిసి పర్యటన విజయవంతం చేశారు. డీఎఫ్ఓ, ఎఫ్ఆర్వో దేవస్థాన కమిటీకి పలు సలహాలు సూచనలు అందించారు. వాటిని తప్పకుండా అమలు చేస్తూ పాటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాలకమండలి, గుట్టపై పని చేస్తున్న పని నిర్వాహకులు పాల్గొన్నారు.



ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

జీడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని బల్దియా కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్16, హెల్త్, సానిటేషన్10, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)07.టౌన్ ప్లానింగ్42, మంచినీటి సరఫరా02 మొత్తం 77లను స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈలు ప్రవీణ్‌చంద్రరాజయ్య, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజిరెడ్డి, హెచ్ఓ రమేష్, బయలజిస్ట్ మాధవరెడ్డి, డిఎఫ్ఓ శంకర్‌లింగం, ఇన్చార్జి సిపి రవీంద్ర, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



అనారోగ్యంతో ఆఫీస్ సబార్డినేట్ మృతి

నివాళులర్పించిన తహసిల్దార్ ఫణికుమార్

నవతెలంగాణ-చెన్నారావుపేట

అనారోగ్యంతో బాధపడుతూ తహసిల్దార్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్‌గా పని చేస్తున్న కొరివి వెంకన్న (57) సోమవారం మృతి చెందాడు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అయోధ్య పురం గ్రామానికి చెందిన వెంకన్న తొమ్మిదేండ్ల పాటు తహసిల్దార్ కార్యాలయంలో నైట్ వాచ్‌మెన్‌గా పని చేశాడు. గత నాలుగు నెలల క్రితమే ఆఫీస్ సబార్డినేట్‌గా పదోన్నతి రావడంతో తహసిల్దార్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు.ఆఫీస్ సబార్డినేట్ వెంకన్న మతి చెందడంతో తహసిల్దార్ ఫణికుమార్ అతని మతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం తరపున రూ.20వేలను అందజేశారు. ఆయన వెంట జూనియర్ అసిస్టెంట్ మహమ్మద్ అంజద్ ఖాన్, రికార్డ్ అసిస్టెంట్ కోటి, ఆఫీస్ సబార్డినేట్ నరసయ్య తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కొంకపాక గ్రామానికి చెందిన వర్కాల యాక య్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమ వారం మృతుని కుటుంబాన్ని ప్రజా సంఘాల నాయకులు పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, ఆర్ఎస్‌పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు శ్రీనివాస్ బొక్కల ప్రభాకర్ పాల్గొన్నారు.



విద్యార్థులు క్షేత్ర సందర్శన

నవతెలంగాణ-పర్వతగిరి

ఎంపీపీఎస్ పర్వతగిరి విద్యార్థులను క్షేత సందర్శనలో భాగంగా సోమవారం స్థానిక పర్వతగిరి మండల కేంద్రంలోని శ్రీ పర్వతాల శివాలయానికి తీసుకు వెళ్లారు. క్షేత సందర్శన వలన పాఠ్యాంశాలలో చదువుకున్న విషయాలకు నిజజీవితంలో అన్వయించుకోవడం జరుగుతుందని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుభాషిణి, లలిత, నవీన్, కిషన్ విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధికి పెద్దపీట

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధికి పెద్దపీట వేసి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండలంలోని ఏబీతండా గ్రామపంచాయతీ పరిధిలోని చాంప్లా తండాలో సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో మారుమూల తండాలకు సీసీ రోడ్లు, బీటీ రోడ్డు ఇతర సంక్షేమ పథకాలు అందించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో హరిజన, గిరిజన తండాలకు పెద్దపీట వేస్తుందని, గత ప్రభుత్వం మాటలు చెప్పి ఏ ఒక్కటీ పూర్తి చేయలేదన్నారు. కార్యక్రమంలో ఏబీ తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు మాలోత్ రవి, గ్రామ ముఖ్య నాయకులు కిషన్‌నాయక్, రమేష్ నాయక్, శ్రీనివాస్, చింత నెక్కొండ గ్రామ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, ధూపతండా అధ్యక్షుడు తిరుపతి, నాయక్, మోహన్‌నాయక్ పాల్గొన్నారు.



తప్పిపోయిన యువకుడిని తల్లిదండ్రులకు అప్పగింత

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన చొప్పరి శ్రీరామ్ అనే యువకుడు ఈ నెల 25న తప్పిపోగా తండ్రి రాజేందర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసిన ఎస్సై మెరుగు రాజు విచారణ చేస్తు ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు యువకుడు శ్రీరామ్ తిరుపతిలో అనుమానాస్పదంగా సంచరిస్తుండగా స్థానికంగా ఉన్న డ్రైవర్ గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడి పోలీసులు వర్ధన్నపేట పోలీసులకు సమాచారం ఇవ్వడంతో తల్లిదండ్రులకు ఈ విషయాన్ని చెప్పడంతో తిరుపతికి వెళ్లగా యువకుడిని పోలీసులు సోమవారం తల్లి దండ్రులకు అప్పగించారు. వర్ధన్నపేట పోలీసులు సకాలంలో స్పందించి తమ కుమారుడు ఆచూకీ లభించడానికి కృషి చేసిన పోలీసులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.



మంత్రి పొంగులేటిని కలిసిన 'రాజ్‌కుమార్'

నవతెలంగాణ-గీసుగొండ

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు వీరగోని రాజు కుమార్ కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్లం మరెడ్డి, మాధాసి రాంబాబు, సురేష్ ఉన్నారు.



మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి మూడ్రోజుల జైలు శిక్ష

నవతెలంగాణ-సర్సంపేట

మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి మూడ్రోజుల శిక్ష, రూ.1000 జరిమానా విధించినట్లు సీఐ రాంమూర్తి తెలిపారు. ఇటీవల పోలీసులు వాహన తనిఖీలు చేపట్టగా మైసి సురేష్ అనే వల్లబ్‌నగర్‌కు చెందిన వ్యక్తి మద్యం తాగి వాహనం నడిపినట్లు గుర్తించారు. అదపులోకి తీసుకొని సెకండ్ క్లాస్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ కొత్త లక్ష్మీనారయణ ఎదుట హాజరు పర్చగా మూడ్రోజుల జైలు శిక్షతో పాటు రూ.వెయ్యి జరిమానా విధించారని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చట్ట ప్రకారం శిక్షకు గురికావాల్సి వస్తుందని తెలిపారు.

దోమలు బాబోయ్.. దోమలు..

గ్రామాల్లో దోమలతో బెంబేలెత్తుతున్న ప్రజలు
పట్టించుకోని పంచాయితీ కార్యదర్శులు...
ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్య ధోరణిలో అధికారులు..
ప్రభుత్వం మారినా.. అధికారుల తీరు మారదా..?



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని గ్రామాల్లో దోమల విజంభణ పెరిగిపోయింది. పగలు, రాత్రి తేడా లేకుండా దోమలు స్వైర్య విహారం చేస్తూ ప్రజలను కుడుతూ రోగలబారిన పడేలా చేస్తున్నాయి. ప్రజలు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా దోమ కాటు నుంచి తప్పించుకో లేకపోతున్నారు. అధికారులు నిర్లక్ష్య ధోరణిని వీడి, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. దోమల స్వైర విహారం ఎక్కువైందని, ఆపై వీధివీధిలోనూ దోమలు రయ్ రయ్ మంటూ స్వైర్య విహారం చేస్తూ ఇంట్లోకి వచ్చేస్తున్నాయి.దీంతో జనం నానా అవస్థలు పడుతున్నా, అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని ప్రజలు మండి పడుతున్నారు. గ్రామాల్లోని డ్రైనేజీ కాలువల్లో నీరు నిల్వ ఉండి, దోమలు స్వైరవిహారం చేయడంతో, వైరల్ జ్వరాలు వెంటాడుతున్నాయి. దీంతో పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులపాలై జేబులకు చిల్లు పెట్టుకోవాల్సిన పరిస్థితి దాపురిస్తున్నది. దోమల భయానికి సాయంత్రం 6గంటలకే తలుపులు వేసే సుకుంటున్నారు. గ్రామాల్లో దోమల నివారణపై దృష్టి సారించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో డ్రైనేజీ మురుగునీరు పారుదల సక్రమంగా లేకపోవడంతో దోమలు విజృంభించి రోగాల బారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామాల్లో దోమలు విజంభిస్తుండడంతో డ్రైనేజీ కాలువల వద్ద ఫాగింగ్ చేసి, దోమలను అరికట్టాలని, సాయంత్రం అయ్యిందంటే చాలు దోమలు విపరీతంగా వస్తున్నాయని సాయంత్రం వేళలలో ఫాగింగ్ చేయాలని, అధికారులు స్పందించి దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. గ్రామాల పరిశుభ్రత లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛభారత్ లాంటి కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్న, మండల అధికారులు మాత్రం ఆ దిశగా దృష్టి సారించడం లేదని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, అన్ని గ్రామాల్లో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రత్యేక పాలనలో అలసత్వం..

సర్పంచులు వున్నప్పుడు గ్రామ పంచాయతీలకు బ్లీచింగ్ పౌడర్ తీసుకువచ్చి చల్లించేవారు. కానీ ప్రత్యేక పాలనలో అది ఏమి కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వార్డుల్లో రోడ్డు పక్కనే చెత్త వేయడంతో వాటిలో దోమలు తిష్ట వేస్తున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా వర్షాకాలంలో ఫాగింగ్ యంత్రాలతో దోమల నివారణకు చర్యలు చేపట్టేవారని, ప్రస్తుతం అది కనిపించడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు.

మూలన ఫాగింగ్ యంత్రాలు..

పలు పంచాయతీలలో ఫాగింగ్ యంత్రాలు ఉన్నా ప్రత్యేక పాలనలో వాటిని ముట్టుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పంచాయతీల్లో నిధుల లేమితో పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కాగా ఇప్పటికైనా పరిశుభ్రతపై దృష్టి సారించకుంటే దోమలు వ్యాప్తి చెంది రోగాలు ప్రబలే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దోమల నివారణ కోసం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి టిఎల్ రవి

ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడికి యత్నం

నవతెలంగాణ-ములుగు

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్స్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.ఎల్ రవి డిమాండ్ చేశారు. పెండింగ్ ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ నుంచి భారీ ర్యాలీతో మంత్రి క్యాంప్ ఆఫీస్ ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు వెళుతుంటే మార్గమధ్యలోనే పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేండ్ల నుండి పెండింగులో ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ 8200 కోట్లపైగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని విడుదల చేయకపోవడం వల్ల వారి సర్టిఫికేట్ కోసం ప్రైవేటు యాజమాన్యాలకు డబ్బులు కట్టి వారే తమ సర్టిఫికెట్స్ తీసుకుని వస్తున్నారని, పై చదువులకు వెళ్ళలేని పరిస్థితిలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే పెండింగ్ ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలని కోరారు. వెంటనే విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే విద్యార్థులను ఏకం చేసి ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సిరిపల్లి జీవన్, జిల్లా ఉపాధ్యక్షులు, జాగటి రవితేజ, అరుణ్, శ్రావణ్, మండల కార్యదర్శి కోగిల బాల్లేశ్వర్, భరత్, పరిక రాహుల్, నరేష్ 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



వరంగల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో వరంగల్ కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా చేపట్టారు. ఏకశిలా పార్క్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు రైతులు ప్రదర్శన నిర్వహించి ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన పశ్య పద్మ, కార్యదర్శి శంకరయ్య, రాష్ట్ర నాయకురాలు వజ్రాల అరుణ, వరంగల్ జిల్లా సంఘం అధ్యక్షులు సాయిలు,వర్కింగ్ ప్రెసిడెంట్ పాష, జిల్లా నాయకులు శోభ ,హసీనా హనుమ కొండ జిల్లా సహాయ కార్యదర్శి రాజారాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వానకాలం, యాసంగికి, రైతు భరోసాటీ రెండు లక్షలకుపైగా ఉన్న, రెండు లక్షలలోపు ఉన్న రుణమాఫీ వెంటనే చేయాలని, భూమి హక్కుల చట్టం త్వరితగతిన చేయాలని, సన్నరకం వడ్లతో పాటు దొడ్డు రకం వడ్ల కు కూడా క్వింటాకు రూ. 500 రూ.బోనస్ యివ్వాలని పశ్యపద్మ డిమాండ్ చేసారు. ఎన్నికల మేనిఫెస్టోలో పాలకులు రైతాంగానికి ఇచ్చిన హామీలన్నింటిని సకాలంలో అమలు చేయడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు.



గిరిజన దర్బార్‌కు వినితుల వెల్లువ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిపి

గిరిజన దర్బార్‌లో గిరిజనుల నుండి స్వీకరించిన వినతులను సత్వరమే పరిష్కరించాలని ఐటీడీఏ పీఓ చిత్రమిశ్ర అధికారులను ఆదేశించారు.. సోమవారం మండల కేంద్రంలోని ఐటిడిఏ కార్యాలయంలో జరిగినగిరిజన దర్బార్‌లో గిరిజనుల నుంచి వినతులను పీఓ స్వీకరించారు. తాడ్వాయి మండలం గంగారం గ్రామానికి చెందిన గడ్డం రాధిక జీఎన్ఎం కోర్సు పూర్తి చేసిందని, ఔట్ సోర్సింగ్‌లో ఉద్యోగం ఇప్పించాలని వేడుకున్నారు. ఏటూరు నాగారం మండలం ఆకులవారిఘణపురం ప్రాంతానికి చెందిన బద్దుల సమ్మక్క ఏదైనా ఉపాధి అవ కాశం కల్పించాలని విన్నవించారు. గూడూరు మండలం కొల్లాపురం గ్రామానికి చెందిన లలిత, రాధిక మహబూబాబాద్ ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు యూనిఫాంలను కుట్టామని, వాటి డబ్బులు ఇప్పించాలని కోరారు. ఇంగుర్తి మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన భూక్య చందర్ ఉన్నత చదువుల కోసం ల్యాప్‌ట్యాప్ ఇవ్వాలని వేడుకు న్నారు. మంగపేట మండలం దోమెడ గ్రామా నికి చెందిన నవ్య, మరో పదిహేను మంది గిరిజనులం ఆర్ఓఎఫ్ఆర్ భూములపై రీ సర్వే చేయా లని గతంలో దరఖాస్తు చేసుకున్నామని, రీ సర్వే చేసి భూములు అప్పగించాలన్నారు. తాడ్వాయి మండలం లింగాల గ్రామానికి చెందిన హేమలతో పాటు 9 మంది రైతులు విద్యుత్ సరఫరా, బోర్లు మంజూరు చేసి పొలాలకు సాగునీటిని అందించాలని పీఓకు మొరపెట్టుకున్నారు. ఏటూరు నాగారం మండలం ముళ్లకట్ట గ్రామానికి చెందిన చీల మౌనిక బ్యాచిలర్‌ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ చేశానని, సీఆర్‌టీ పీఈటీ ఇవ్వాలని కోరారు. గోవిందరావుపేట మండలం బాలాజీనగర్ గ్రామానికి చెందిన అజ్మీర శాంత, నునావత్ సమ్మక్క, లావుడ్య శారదలతోపాటు పలువురు డబుల్ బెడ్ రూం ఇళ్ల ఫైనల్ బిల్లు ఇవ్వాలని కోరారు. ఏటూరు నాగారం మండలం బూటారం గ్రామానికి చెందిన సోయం మానస తలలో రక్తం గడ్డకట్టడం వల్ల ప్రైవేటు ఆస్పత్రి చేరి ఆర్థికంగా నష్టపోయామని, ఆర్థిక సాయం ఇప్పించాలని కోరారు. గిరిజనుల నుంచి 22దరఖాస్తులను స్వీకరించామని, వాటిని పరిశీలించి పరిష్కారం చూపుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్ఓ రాజ్‌కుమార్, ఐటీఐ ప్రిన్సిపాల్ జగన్ మోహన్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్ల నమోదు వేగవంతం చేయాలి

నవతెలంగాణ-తాడ్వాయి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా ఓటర్ల కోసం అర్హత గల ఉపాధ్యాయులు అధ్యాపకుల నమోదు ప్రక్రియను వేగవంతంపై సోమవారం స్థానిక తాసిల్దార్ గిరిబాబు, ఎంఈఓ రేగ కేశవరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ గిరిబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటింగ్ నమోదు వేగవంతం చేయాలని, వందశాతం నమోదు చేసుకునేలా సంఘాలు ప్రయత్నం చేయాలని సూచించారు. టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు పాపారావు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యమ సంఘాల అభ్యర్థులను గెలిపించు కోవడం ద్వారా మన హక్కులను పరిరక్షించు కోవచ్చని అన్నారు. 2018 నవంబర్ 1 నుంచి, 2024 నవంబర్ 1 వరకు మూడేళ్ల పాటు ప్రభుత్వ విద్యా రంగ సంస్థల్లో పనిచేసిన ఉపాధ్యాయులు అధ్యాపకులు ఓటర్ నమోదు అర్హులని తెలిపారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండలా ధ్యక్షులు పాపారావు, ప్రధాన కార్యదర్శి భాస్కర్, పిఆర్‌టియు కే నారాయణరావు, భుజంగ రావు ఎస్‌టియు అధ్యక్షులు సోలం కష్ణయ్య, ఉపాధ్యాయులు శంకర్, డిటిఎఫ్ అధ్యక్షులు రేగ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



నవంబర్ 4న మాదిగల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-వర్ధన్నపేట

నవంబర్ 4న మాదిగ, మాదిగ ఉపకులాల జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మాదిగ ఉపకులాల ఆత్మీయ జెఏసి నాయకులు మిద్దెపాక రవీందర్ పిలుపునిచ్చారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో సోమవారం వివిధ పార్టీలు ప్రజాసంఘాల నాయకులతో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1న ఏబిసిడి వర్గీకరణపై పార్లమెంట్లో తీర్పు వచ్చిన వెంటనే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దేశంలోనే మొట్టమొదటగా తెలంగాణ రాష్ట్రం ఏబిసిడి వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చి ఇప్పటి వరకు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారని అన్నారు. వర్గీకరణ సాధించుకోవడం కోసం మాదిగలు, మాదిగ ఉప కులాలు అందరూ పెద్ద సంఖ్యలో ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి అమలు జరిగేలా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి, జన్ను రాములు, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, ఆర్ఎస్‌పి జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్, మారేపల్లి ఎల్లయ్య జేఏసీ నాయకులు, కొండేటి శ్రీనివాస్ టిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి, మల్లెపాక చంద్రమౌళి ప్రజా పార్టీ అధ్యక్షులు, చంద్రమౌళి ఎమ్మార్పీఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.

నవతెలంగాణ-ములుగు

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తీసుకొచ్చిన సమస్యలను, ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల తహసీల్దార్, ఎంపిడిఓలతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 40దరఖాస్తులను అదనపు కలెక్టర్లు రెవెన్యూ సిహెచ్ మహేందర్‌జీ, సంపత్‌రావుతో కలిసి ఫిర్యాదులను స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ కె సత్యపాల్‌రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-మంగపేట

నల్గొండ ఖమ్మం వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో ఉపాధ్యా యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ తోట రవీందర్ మాట్లాడుతూ మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరూ ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం చివరి తేదీ అయిన నవంబర్ ఆరు లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మల్లేశ్వరరావు మండల విద్యాధికారి మేనక ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పెండింగ్ డీఏలను చెల్లించాలి : టీపీయూఎస్

నవతెలంగాణ -ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బకాయి పడ్డ నాలుగు డిఎలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ములుగు తహస్దీర్ విజయ భాస్కర్‌కు టిపియుయస్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ-కుబేర్‌లో ఉన్న పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని సోమవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం టిపియుయస్ జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లగోండ పద్మాకర్‌రెడ్డి, ఆకుల శేఖర్ సంయుక్తంగా మాట్లడుతూ ఉపాధ్యాయులకు కావల్సిన పి ఆర్ కమిటీ రిపోర్ట్ ను తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వ ప్రధానకార్యదర్శి తెప్పించుకొని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుఎస్) నాయకులు కొండపర్తి సదయ్య, నల్ల రాజిరెడ్డి, నూకల శ్యాంప్రసాద్, గోనె రవీందర్, ఎడ్ల సంపత్, వాంకుడోతు జ్యోతి పాల్గొన్నారు.



తక్షణమే రూ.2లక్షల ఋణమాఫీ చేయాలి

రైతు భరోసా రెండు పంటలకు చెల్లించాలి

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్

నవతెలంగాణ-ములుగు

తక్షణమే రెండు లక్షల ఋణమాఫీ పూర్తిగా చేయాలనీ, రైతు భరోసా తక్షణమే రెండు పంటలకు చెల్లించాలనీ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు వినతి పత్రాలు అందించే కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించి గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కన్వీనర్ యండి అంజద్ పాష మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల కార్యదర్శి వాంకుడోత్ సమ్మయ్య, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అంటే ఒక కుటుంబం

నవతెలంగాణ-మంగపేట

ఆపదలో ఇబ్బందుల్లో ఉన్న పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటూ కాంగ్రెస్ పార్టీ అంటే ఒక కుటుంబం లాగా ఉంటామని యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు బోడ శివ నాయనమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు నాయకులు శివ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ బోడ శివ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బాడిషా ఆదినారాయణ ఐ ఎన్.టి.సి మండల శాఖ అధ్యక్షుడు పుల్లూరు తిరుపతి ఎన్ ఎస్ యు ఐ మండల శాఖ అధ్యక్షుడు బోడ జయరాజు యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాసరిగారి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



మంగపేట తహసీల్దారుగా తోట రవీందర్

నవతెలంగాణ-మంగపేట

మంగపేట నూతన తహసిల్దారుగా తోట రవీందర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో మంగపేట తహసిల్దారుగా పని చేసిన బైరి వీరస్వామి పదవీ చేయగా ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఆయన స్థానంలో తాడ్వాయి మండల తాసిల్దార్‌గా పని చేస్తున్న తోట రవీందర్ మంగపేటకు బదిలీపై వచ్చారు. డిప్యూటీ తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది నూతన తహసీల్దార్ రవీందర్‌కు పుష్పగుచ్ఛంతో అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్ జూనియర్ అసిస్టెంట్లు నరసింహ మూర్తి నాగార్జున పాల్గొన్నారు.



మల్లూరులో తహసిల్దార్ పూజలు

మంగపేట తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన తోట రవీందర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మల్లూరు హేమాచలలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మల్లూరు దేవస్థానానికి వెళ్లిన ఆయనకు ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ తహసిల్దార్‌కు స్వాగతం పలికి గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ విశిష్టత స్థల పురాణం ఆయనకు వివరించి స్వామివారి శేష వస్త్రాలను ప్రసాదాన్ని బహుకరించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
మంగళవారం అక్టోబర్ 29, 2024 www.navatelangana.com

పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-నర్సంపేట

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో సోమవారం సిటిజన్ క్లబ్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు .పలువరు యువకులు, పోలీసులు పెద్ద సంఖ్యలో రక్తదానం చేశారు. డీసీపీ రవీందర్, ఏసీపీ కిరణ్‌కుమార్ శిబిరాన్ని సందర్శించారు. పోలీసులు విధి నిర్వహణలో త్యాగాలను స్మరించుకున్నారు. రక్తదానం చేసిన పలువురికి ప్రసంశ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ డీ.రాంమూర్తి, ఎస్ఐ రవి కుమార్, పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, నాయకులు బైరి మురళి, మహేందర్, రాజేష్, వెంకటేశ్వర్లు, రఘుపతి పాల్గొన్నారు.





మర్యాదపూర్వకంగా మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ మంత్రిని కలిసిన సందర్భాన్ని మీడియాకు రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మండల పరిస్థితులను కొన్నింటిని దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు. మంత్రి సహృదయంతో స్పందించారని వెంకటకృష్ణ తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావు, తుమ్మల శివ తదితర నాయకులు పాల్గొన్నారు.



బీసీ సమాజ్ ములుగు జిల్లా అధ్యక్షులుగా వేములపెల్లి రాజు

నవతెలంగాణ-ములుగు

బీసీ సమాజ్ ములుగు జిల్లా అధ్యక్షులుగా నియమితులన వేములపెల్లి రాజు కి రాష్ట అధ్యక్షులు సంగెం సూర్యారావు ఆదేశానుసారం నియామక పత్రం ను బీసీ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాడపు దేవేందర్ ప్రజాపతి సోమవారం అందించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నా పై నమ్మకంతో ఈ పదవి ఇప్పించినందుకు వారికి కతజ్ఞతలు తెలుపుతూ ములుగు జిల్లాలోని బీసీలందరినీ ఏకం చేసి బీసీలకు రాజ్యాధికారం కోసం పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వేములపెల్లి భిక్షపతి, కొత్తపెల్లి బాబురావు, ఓదెల రమేష్, ఓదెల శరత్, చిరంజీవి, ప్రముఖులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రామ జాతీయ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ పై సోమవారం గ్రీవెన్స్ సెల్‌లో జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తులు పిర్యాదు చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ తన సొంత ఇంటి నిర్మాణ పనులకు ఉపాధి కూలీలను ఉపయోగించుకున్నారని, కూలీలు జాబ్ కార్డులు అడిగితే వారిని అస భ్యంగా దుర్భాషలాడుతున్నారని పేర్కొన్నారు. హరితహారం మొక్కలను కాపా డడంలో ఫీల్డ్ అసిస్టెంట్ నిర్లక్ష్యం వహించారని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ చేసిన తప్పులను గత నెలలో జరిగిన సామాజిక తనిఖీలో గుర్తించినా అతనిపై సంబం ధిత మండల అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. గత నెలలో జరిగిన గ్రామసభ ఎలాంటి చాటింపు లేకుండా గ్రామస్తులు లేకుండానే,గుట్టు చప్పుడు కాకుండా కేవలం అధికారులు మాత్రమే గ్రామసభ నిర్వహించారని పేర్కొన్నారు. అవినీతి చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌ను సంబందిత మండల అధికారులు కాపాడే ప్రయత్నం చేస్తున్నారని, ఫీల్డ్ అసిస్టెంట్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

నర్సంపేట సివిల్ ఆస్పత్రిని నెక్కొండకు మార్చాలి

నవతెలంగాణ-నెక్కొండ



నర్సంపేటకు జిల్లా ఆస్పత్రి, మెడికల్ కళాశాల అందుబాటులోకి వచ్చినందున తక్షణమే సివిల్ ఆస్పత్రి నెక్కొండకు మార్చాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య డిమాండ్ చేశారు. నెక్కొండలో సోమవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో మండలమైన నెక్కొండలో సుమారు 50వేల జనాభా ఉండగా గత ప్రభుత్వంలో మాజీ మంత్రి హరీష్‌రావు హామీ ఇచ్చారని, ప్రభుత్వం మారడంతో ప్రజల ఆశ కలగానే మిగిలిపోయిందన్నారు. సివిల్ ఆసుపత్రిని వర్ధన్నపేటకు తరలించే కుట్ర చేస్తున్నారని, స్థానిక కాంగ్రెస్ నాయకులు సమస్యను ఎమ్మెల్యే, వైద్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సివిల్ ఆసుపత్రి ఇక్కడకు వచ్చేలా కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు అభివద్ధిపై దృష్టి పెట్టకుండా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై వేధింపులకు పాల్పడడం మానుకోవాలన్నారు. తండాలకు కేటాయించిన రహదారులను సైతం అటకెక్కించారన్నారు. పేద ప్రజలపై ఎమ్మెల్యేకు ఏమాత్రం శ్రద్ధ ఉన్నా తక్షణమే సివిల్ ఆసుపత్రిని నెక్కొండ షిఫ్ట్ చేయాలని కోరారు. లేనిపక్షంలో దీపావళి తర్వాత సివిల్ ఆసుపత్రి సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోఉద్యమం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మారం రాము, మాజీ ఎంపీపీ రమేష్ నాయక్, నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, కొమ్మరెడ్డి రవీందర్ రెడ్డి, గుంటుక సోమయ్య, శివ కుమార్, సురేష్, సాంబయ్య, హరి కిషన్, వాగ్యా నాయక్, భద్రయ్య, శ్రీను, వీరస్వామి పాల్గొన్నారు.

టీపీయూఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-చెన్నారావుపేట



పెండింగ్‌లో ఉన్న డీఏలు, మెడికల్,ఇతర బిల్లులు, పిఆర్సీలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం చెన్నారావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ ఫణికుమార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకటరమణగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల సతీష్, జిల్లా గౌరవాధ్యక్షులు పిన్నింటి బాలాజీరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిజాయితీ, నిబద్ధతతో పని చేస్తున్న టీపీయూఎస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తహసిల్దార్ ఫణికుమార్‌తో పాటు ఎంపీడీవో శ్రీవాణి, ఎంఈఓ సరళను కలిసి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో చేపట్టే జిల్లా, రాష్ట్రస్థాయి ధర్మాగ్రహ దీక్ష కరపత్రాలను, గోడపత్రికలను అందజేశారు. పలు పాఠశాలల్లో కరపత్రాలను, గోడపత్రికలను అందజేసి ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.

పర్వతగిరి : రాష్ట్రంలోని అన్ని రంగాలలోని ఉద్యోగస్తులకు, ఉపాధ్యాయులకు అందరికీ ఐదు డిఏలు ప్రకటించాలని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మంద భారతికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీయూఎస్ జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల సతీష్‌కుమార్, మండల అధ్యక్షులు ఆనంద్ మోహన్, ప్రధాన కార్యదర్శి జూలపల్లి విజయ భాస్కరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన

నవతెలంగాణ-గోవిందరావుపేట



వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా ఓటర్ల కోసం అర్హత గల ఉపాధ్యాయులు అధ్యాపకుల నమోదు ప్రక్రియపై స్థానిక తహసిల్దార్ ఎన్ సృజన్‌కుమార్ ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులకు మండల విద్యాధికారి గొంది దివాకర్‌తో కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియను వివరించారు. ఈ సందర్భంగా సృజన్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటింగ్ నమోదు వేగవంతం చేయాలని, 100శాతం అందరు నమోదు చేసుకునే విధంగా సంఘాలు ప్రయత్నం చేయాలని కోరారు. 2018 నవంబర్ 1 నుంచి, 2024 నవంబర్ 1 వరకు మూడేళ్ల పాటు ప్రభుత్వ విద్యా రంగ సంస్థల్లో పనిచేసిన ఉపాధ్యాయులు అధ్యాపకులు ఓటర్ నమోదు అర్హులని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సతీష్, ఆర్ఐ రాజేందర్‌తో పాటు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ ను కలిసిన ఆర్డీవో

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ ఆర్డీవోగా నియమితులైన సత్యపాల్ రెడ్డి సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంతకు ముందు ములుగు ఆర్డీవోగా విధులు నిర్వహించిన సత్యపాల్ రెడ్డి వరంగల్ ఆర్‌డిఓగా నియమితులయ్యారు.



తాడ్వాయి తహసీల్దార్‌గా గిరిబాబు

నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి నూతన తహసీల్దార్‌గా డి గిరిబాబు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో మహబూబాబాద్ జిల్లా ఆర్డీవో కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వహించారు. తహశీల్దార్‌గా ప్రమోషన్‌పై తాడ్వాయి తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది నూతన తహసీల్దార్‌కు పుష్పగుచ్చాన్ని అందించి శాలువాతో సత్కరించారు. బదిలీపై వెళ్తున్న తహసీల్దార్‌కు వీడ్కోలు పలికి, నూతన తాసిల్దార్‌కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వైలు సాంబయ్య, రాజు, ఏ ఎస్ ఓ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు ప్రవీణ్, నాగేష్, సాంబశివరావు, భవాని, చెట్టిపెల్లి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

కాశీ విశ్వేశ్వర, రంగనాథస్వామి ఆలయాల ఈఓను తొలగించాలి

- దేవాదాయ, ధర్మదాయ శాఖ కమిషనర్‌కు వినతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గలోని కాశీవిశ్వేశ్వర ఆలయం, రంగనాథస్వామి ఆలయాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం సరికాదని, వెంటనే ఆ ఆలయాల ఈఓను తొలగించాలని బీజేపీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ జిల్లా సీనియర్ అసిస్టెంట్ సంజీవరెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సముద్రాల పరమేశ్వర్, ఎరుకల రఘునారెడ్డి, పైర్తి ఆనంద్, కోమాకుల నాగరాజు, కట్టర్ సతీష్, సిద్దోజు శ్రీనివాస్, మెరుగు ప్రకాష్, అపురూప రజినిష్, మచ్చర్ల ప్రభాకర్, చింతం రాజు, కందుకూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 8
మహబూబాబాద్
మంగళవారం అక్టోబర్ 29, 2024 www.navatelangana.com

కుమారున్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన ఉపాధ్యాయురాలు

నవతెలంగాణ-మహబూబాబాద్



డీఎస్సీ-2024 ద్వారా మహబూబాబాద్ మండలం బ్రాహ్మణపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలిగా నియామకమైన గిద్దె శృతి వారి కుమారుడు సాహస్ అభినందన్ ను ఆమె పనిచేస్తున్న అదే పాఠశాలలో చేర్పించి నలుగురికి ఆదర్శంగా నిలిచారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారావత్ భద్రు మాట్లాడుతూ కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినందుకు శృతిని అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి.మౌనిక, మాడిశెట్టి, సూర్య ప్రకాష్, జి.పవన్ రాజ్, బి.కృష్ణమూర్తి, రాచకొండ ఉపేందర్, బానోత్ శంకర్ పాల్గొన్నారు.

విషపు కాలుష్య వాయును ఆపాలి
రెండు రోజులు కంపెనీ ఎదుట నిరసన

నవతెలంగాణ-మరిపెడ

విషపు వాయును చిమ్ముతూ కాలుష్య కోరల్లో చిక్కుకున్న వారిని రక్షణ కోసం కాలుష్యవాయువును నిలిపివేయాలని మరిపెడ చెందిన యువకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం సోమవారం రెండు రోజులపాటు కంపెనీ ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గంట్ల మైపాల్ రెడ్డి, సత్తార్, ఉప్పల సతీష్, యాకుబ్, యుగంధర్, ఉమేష్, సుంకరి అశోక్, కోడి కొమర మల్లు, తదితరులు ఉన్నారు.

ఫర్టిలైజర్ షాపులపై చర్యలు తీసుకోవాలి
గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోతు కిషన్ నాయక్

నవతెలంగాణ-కురవి



కురవి మండలంలో నాసిరకమైన విత్తనాలు సప్లై చేసిన ఫెర్టిలైజర్ షాప్ లపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోతు కిషన్ నాయక్ డిమాండ్ చేశారు.సోమవారం కొరవి మండలంలోని బలపాల, రాజోలు, గుండ్రాతిమడుగు, వివిధ గ్రామాలలో నాసీ రకమైన విత్తనాలు సప్లై చేసిన ఫెర్టిలైజర్ షాప్‌లపై సంబంధించిన అధికారులు చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం కిషన్ డిమాండ్ చేశారు. అనుమతులు లేని ఫెర్టిలైజర్ షాపులపై చర్యలు తీసుకొని మరలా రైతులకు నష్టం కలగకుండా చూడాలని సంబంధించిన అధికారులు, పోలీస్ వారు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో లాల్‌సింగ్ నాయక్, భోజ్యనాయక్, తదితరులు ఉన్నారు.

పెండింగ్ డీఏలను ప్రకటించాలి
టీఎస్ యూటీఎఫ్ డిమాండ్

నవతెలంగాణ-కురవి



పెండింగ్ లో ఉన్న 3 డీఏలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కురవి మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమవారం ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన టీఎస్ యూటీఎఫ్ మండల సమావేశం జరిగింది.ఈసమావేశంలో టీఎస్ యూటీఎఫ్ కురవి మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగులు ఎంతో కాలంగా ఎంతో ఆశ తో 5 పెండింగ్ డీఏల ప్రకటన గురించి ఎదురు చూస్తుండగా ప్రభుత్వం కేవలం ఒక డీఏను ప్రకటించి విస్మయానికి గురిచేసిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు. కనీసం మూడు డీఏలైనా అయినా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ సీనియర్ సభ్యులు కె.ఎల్లయ్య, బి.బాబు, సభ్యులు గోపాల్ రావు, సింధు, తదితరులు పాల్గొన్నారు.

జనగామ

విధి నిర్వహణ లో అమరారులైన పోలీసుల త్యాగాలు గొప్పవి
ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పిల్లల సందడి
ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ



విధి నిర్వహణ లో అమరారులైన పోలీసుల త్యాగాలు గొప్పవి అని జిల్లా కలెక్టర్ రిజ్వానా భాషా షేక్ అన్నారు. వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఆదేశాల మేరకు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా సోమవారం జనగామ డిసిపి రాజమహేంద్రనాయక్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఓంసాయి గార్డెన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పరిశీలించి మాట్లాడారు.ఈకార్యక్రమంలో జనగామ ఏసీపీ పార్థసారధి, జనగామ సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్సై రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదానికి గురైన బట్టల షాపు యజమాని తండ్రి మృతి
కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-జనగామ



ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురైన ఆర్ఎస్ బ్రదర్స్ బట్టల షాపు యజమాని తండ్రి ఈవిపత్తును తట్టుకోలేక గుండెపోటుతో మృతి చెందాడు. ఆదివారం ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైన ఆర్ఎస్ బ్రదర్ బట్టల షాపు యజమాని తండ్రి జరిగిన సంఘటనను తట్టుకోలేకపోయాడు. దీంతో సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పరమర్శించారు. అగ్ని ప్రమాదంలో కాలి బూడిదైన షాపింగ్ మాల్స్ కు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

మంగళపల్లి జనార్ధన్ మృతి పార్టీకి తీరని నష్టం
సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

నవతెలంగాణ-జనగామ



జనగామ జిల్లా సీపీఐ సీనియర్ నాయకుడు. ఆదర్శ కమ్యూనిస్టు, ఎర్రజెండా ముద్దుబిడ్డ, కామ్రేడ్ మంగళపల్లి జనార్ధన్ అకాల మృతి సీపీఐ ఉమ్మడి వరంగల్ జిల్లా, ప్రధానంగా జనగామ జిల్లా ఉద్యమానికి తీరనిలోటని, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ మంగళపల్లి జనార్ధన్ మృతదేహంపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కామ్రేడ్ గోదా శ్రీరాములు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు, బీకేఎంయూ జాతీయ కమిటీ సభ్యులు కామ్రేడ్ మోతె లింగారెడ్డి, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నరసయ్య, గోప జనగామ జిల్లా గౌరవ అధ్యక్షులు రామ్‌దయాకర్, పాతూరు సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి, ఆది సాయన్న, జిల్లా నాయకులు సొప్పరి సోమయ్య మోటే శ్రీశైలం, చామకూర యాకూబ్, చింతకింది అరుణ, రావుల సదానందం, కాబట్టి యాదగిరి, జువారి రమేష్, చల్లూజు మల్లేశం, పాతూరి ప్రశాంత్, జీడి ఎల్లయ్య, నీల కనకయ్య ఎండీ.యూనస్, సముద్రాల రాజు, బంటు పాండు, గూగుల్ సఖి, గోల్కొండ నాగరాజు, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు,

జనార్ధన్ మృతి పట్ల సీపీఐ(ఎం) నివాళులు..

జనార్ధన్ మతి పట్ల సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, బూడిద గోపి, రాపర్తి రాజు, చందునాయక్ సాంబరాజు యాదగిరి, తదితరులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. డాక్టర్ రాజమౌళి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీకాంత్ తో పాటు బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ జిల్లా నాయకులు పూలమాలలతోశ్రద్ధాంజలి ఘటించారు.

మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల చేయూత
50 కేజీల బియ్యం, నగదు అందజేత

నవతెలంగాణ-గూడూరు



గూడూరు గ్రామపంచాయతీ లో పంప్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఎండీ.మీరా సాహెబ్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు 50 కేజీల బియ్యం, ఆర్థిక సాయాన్ని అందజేశారు. వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు మాధవపెద్ది రమేష్ చందర్‌రెడ్డి, మాధవ పెద్ది ప్రదీప్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, టౌన్ అధ్యక్షులు రసమల్ల యాకయ్య జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎండీ.రసూల్, మండల కార్యదర్శి సుర గంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలమందల సమ్మయ్య రసమల్ల రాములు, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు నాగరాజు, నాగెల్లి వీరస్వామి, కుమార్, బోడ రవి, వర్మ రామ్ ప్రసాద్, బెజ్జం మధుకర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సొసైటీకి పది ఎకరాల భూమి ఇవ్వాలి



కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ రమణ

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్రంలోని గీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రతి సొసైటీకి 10 ఎకరాల భూమి ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ రమణ డిమాండ్ చేశారు. సోమ వారం మహబూబాబాద్‌లో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో రమణ మాట్లాడుతూ రాష్ట్రంలోని గీతాకార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన టువంటి వాగ్దానాన్ని నెరవేర్చాలని ప్రతి సొసైటీకి పది ఎకరాల భూమి ఇవ్వాలని, ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలు ఇవ్వాలని గీత తాటి టాపర్ పెన్షన్ రూ.5000 ఇవ్వాలని, ప్రభుత్వం నీరా ప్రాజెక్టు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరారు మహబూ బాబాద్ సర్వాయి పాపన్న సెంటర్ నామకరణ చేసి విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ప్రతిష్టించాలన్నారు. ఉపాధి రక్షణ గీతా కార్మికుల ఐడి కార్డ్స్ సభ్యత్వం అందరికీ ఇవ్వాలని, ప్రతి సొసైటీకి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, ప్రభుత్వం ఇచ్చినటువంటి వాగ్దానాలు నెరవేర్చాలన్నారు. ఇప్పటివరకు కల్లుగీత కార్మిక సంఘం అనేక విజయాలను సాధించిందని, భవిష్యత్తులో ఈసమస్యలను పరిష్కరించేంత వరకు నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈజిల్లాలో మొత్తం అన్ని స్థాయి మండల కమిటీలను నిర్మాణం చేస్తూ జిల్లా సదస్సు నవంబర్ 29న సిరోలు మండల చింతపల్లి గ్రామంలో జీహెచ్‌గార్డెన్‌లో నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న మాట్లాడుతూ ఈజిల్లాలో సభ్యత్వం చేర్పింపు చేస్తూ భవిష్యత్తులో సర్వాయి పాపన్న విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ప్రతిష్ఠించేటట్లు ప్రయత్నం చేస్తామన్నారు. జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గునిగంటి మోహన్, జిల్లా సహాయ కార్యదర్శి మోడం వెంకటేశ్వర్లు, జిల్లా ఆఫీస్ బేరర్స్ పానుగంటి వీరస్వామి, బబ్బూరి ఉప్పలయ్య, గుడే వెంకన్న, బొమ్మరి శ్రీకాంత్ దొనికెల్లి రామన్న, మొగుళ్ళ యాకన్నరెడ్డి, మల్ల శ్రీనివాస్, గాదె నాగేశ్వరరావు, నల్లమాస శ్రీనివాస్, గాడిపెల్లి శ్రీనివాస్, దొమ్మటి సోమయ్య, గునిగంటి మల్లయ్య రాగి పెల్లి వెంకటేశ్వర్లు, గంధసిరి వెంకన్నలు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు







నవతెలంగాణ-బయ్యారం:

మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, పీఏసీఎస్ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సనప సోమేష్, బత్తిని రామ్మూర్తిగౌడ్, పోలెబోయిన వెంకటేశ్వర్లు, సీతారాంరెడ్డి, జిల్లా ఆదివాసీ వైస్ చైర్మన్ బానోతు రాము, మహిళ జిల్లా ఉపాధ్యక్షురాలు వీరలక్ష్మి, మహిళా అధ్యక్షురాలు తగిర నిర్మల, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్య రవి నాయక్, తొట్టి అశోక్, రసమల నాగేశ్వరరావు, తగిరా సత్తిరెడ్డి, పూసం రమేష్, సుధాకర్, రవీందర్, కేతమల్లు, లింగయ్య, ఏనుగుల రాకేష్, వెల్పుల శ్రీను, కోడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గార్ల:

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు గుండా వెంకట్‌రెడ్డి, రావూరి వెంకటరామయ్య, సూరపురెడ్డి వెంకటరెడ్డి, మాజీ జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, మాజీ ఎంపీపీ మాళోత్ వెంకట్‌లాల్‌లు కలిసి కేక్‌ను కట్ చేసి, బాణా సంచాలు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు హన్మంతరావుతో కలిసి రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈజన్మదిన వేడుకల్లో నాయకులు టి.కృష్ణగౌడ్, షంషాద్‌బేగం, బి హాతిరం, ఎ.వెంకటేశ్వర్లు, బి.రవి, డి.రాము, యాకూబ్ పాషా, శారద, కళావతి తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ సెంటర్‌లో..

స్థానిక నెహ్రూ సెంటర్‌లో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు అధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు, ప్రజలకు పంచి పెట్టారు. అనంతరం రామారావు మాట్లాడుతూ అణగారిన వర్గాల చెందిన ప్రజల అభ్యున్నతికి గత కొన్ని దశాబ్దాలుగా కృషి చేస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయురారోగ్యాలతో జీవించి రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలందించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిలకబాబు, బి.నాగేశ్వరరావు, బి.సుందర్, భూక్య రాంసింగ్, బి.అశోక్, కె.ప్రశాంత్, భీముడు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్త వహించాలి



ఉమెన్ సెల్, షీ టీం ఎస్సై సునంధ

నవతెలంగాణ-మహబూబాబాద్

ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చదువుకునే సమయంలో చెడు ఆలోచనలకు తావివ్వద్దని అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియాని వినియోగించాలని, గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలపవద్దని మహబూబాబాద్ ఉమెన్స్ షీ టీమ్ ఎస్సై సునంద తెలిపారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య ఆధ్వర్యంలో మహబూబాబాద్ షీ టీమ్స్ ఎస్సై సునంద మహబూబాబాద్ పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాల నందు ఫ్రెషర్స్ డే పార్టీ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసుల్లా ఆహ్వానం మేరకు విద్యార్థినిలకు షీ టీమ్స్ గురించి అవగాహన కల్పించారు ఫ్రెషర్స్ డే పార్టీలో భాగంగా విద్యార్థినిలకు మహిళల భద్రత, రక్షణ ర్యాగింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు డ్రగ్స్, మత్తుపదార్థాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బెదిరింపులకు భయపడవద్దని సూచించారు. ప్రత్యేకంగా ప్రధాన కూడళ్లలో, చౌరస్తాలలో, బస్టాండ్, రైల్వేస్టేషన్ ముఖ్యమైన టెంపుల్స్, పార్కులు ప్రాంతాలలో నిరంతరం షీ టీంలు పనిచేస్తాయని, బాధితులు100 లేదా షీ టీం నెంబర్లు 8712656 935, 7901142009 నెంబర్లకు కాని ఫోన్ చేసి వివరాలు తెలపాలని కోరారు. భరోసా కో-ఆర్డినేటర్ జోత్స్న మేడం ఒకసారి చట్టం గురించి వివరించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసుల్ల, అధ్యాపక సిబ్బంది, షీ టీం సిబ్బంది అరుణ పార్వతి రమేష్ , భరోసా సపోర్ట్ పర్సన్ జయశ్రీలు పాల్గొన్నారు.

గిరిజన సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-గార్ల:



నవంబర్ 5,6 తేదీలలో గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు గుగులోత్ ధర్మా నాయక్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగే రాష్ట్ర స్థాయి గిరిజన సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరి నాయక్ పిలుపునిచ్చారు. స్థానిక మండల కేంద్రంలో సోమవారం జరిగిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల సారథి, గిరిజన సంఘం వ్యవస్థాపక నాయకులు ధర్మా రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు కలిగిన ప్రజా నాయకుడిగా విద్యార్థి దశలోనే వామపక్ష భావాజాలం వైపు ఆకర్షితుడై విద్యార్థి, యువజన, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, గిరిజనులు, పేదల సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారని చెప్పారు. మైదాన ప్రాంత గిరిజనుల సమస్యల కోసం పని చేయాలని 1994లో మైదాన ప్రాంత గిరిజన సంఘం ఏర్పాటు చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తండాలలో పర్యటిస్తూ వారి సమస్యల్లో మమేకమవుతూ అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఈసమావేశం లో మండల నాయకులు భూక్య పుల్‌సింగ్, రున్వాల్ రాజేష్, లకావత్ శ్రీను నాయక్, జి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీనివాసరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా సోమ వారం పాలకుర్తి ఎమ్మెల్యే మామి డాల యశస్వినీ రెడ్డి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లను పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని, రిజర్వాయర్ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలని కోరామన్నారు

అసెస్‌మెంట్ టెస్ట్‌లో శ్రీచైతన్య టెక్నోస్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మహబూబాబాద్



మానుకోట లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థిని విద్యార్థులు సెప్టెంబర్ లో జరిగిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్టు లెవెల్ -1 లో 72 మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు అని ప్రిన్సిపాల్ దాసరి మధు తెలిపారు .ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన సభలో క్యాట్ లెవెన్ వన్ లో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య , డీజీఎం చేతన్‌మాధుర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ నరేష్ , సి-ఇంచార్జ్ లక్ష్మీనారాయణ, కళ్యాణి , ఏవో సుధాకర్, పీఈటీ యాకన్న, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినివిద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మద్ది కాయల ఓంకార్ 16వ వర్ధంతి పక్షోత్సవాలు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



రాజకీయాలు మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానాలపై కేసముద్రం మండల కేంద్రంలో ఎంసీపీఐ(యూ) ఎఐసీటీయూ ఆధ్వ ర్యంలో సదస్సు జరిగింది. ముందుగా అమరజీవి ఓంకార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి జరిగిన సదస్సులో ఎంసీపీఐ(యూ) పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, మహబూబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్‌గోనె కుమారస్వామి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమ ముసుగులో సంపదను కార్పొరేట్ వ్యక్తులకు అప్పనంగా కట్టబెడుతూ తమ స్వార్థ రాజకీయ అవసరాల కోసం ప్రజల జీవితాలను తాకట్టు పెడుతున్నారని, బూర్జువా భూస్వామ్య దోపిడీ మనవాద పాలకులకు ప్రత్యామ్నాయంగా కమ్యూనిస్టులు సామాజిక శక్తులు ఐక్యమై బలమైన ప్రజా ఉద్యమాలు చేపట్టాలని అందుకు అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ ఓంకార్ చూపిన బాటలో పయనిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కంచ వెంకన్న ఎంసీపీఐ(యూ) మహబూబాద్ జిల్లా కార్యదర్శి, నూకల ఉపేందర్, కుటుంబ బాబురావు రాష్ట్ర కమిటీ సభ్యులు ,ఈసం రామయ్య, గుండగాని సత్తయ్య, కటకం బుచ్చి రామయ్య, సొల్లేటి సీతారాములు, ఎఐసీటీయూ, ఎంసీపీఐ(యూ) కేసముద్రం మండల నాయకులు వేల్పుల వెంకన్న, అనుమాల రమేష్, గంద్రకోట యాకయ్య, రాజు, దేగల, మల్లయ్య, వీరస్వామి, గుగులోతు లక్ష్మణ్, ఎం. రాజు డి.మల్లయ్య కరుణాకర్, భాస్కర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఆదర్శ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని మట్వాడ గ్రామంలో ఆదర్శ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక గ్రామ దొర బిజ్జ పొట్టయ్య పటేల్, రేగ వెంకటేశ్వర్ల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా కోరం రాజేష్, ప్రధాన కార్యదర్శిగా పొన్నం రాకేష్, కోశాధికారిగా నిలిగొండ అనిల్, క్రీడా కార్యదర్శిగా రేగ నరేష్, సాంస్కృతిక కార్యదర్శిగా మేడ కళావెంకట్, కమిటీ సభ్యులుగా వెంకటేష్, ఐలి అంజి, రియాజ్, ఈక ప్రణీత్, ఈసం సాయికుమార్, కిషోర్, సతీష్, నిరంజన్, షేక్ షాజహాన్, అన్వేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేగ సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వాసం వీరాస్వామి, మాజీ యూత్ అధ్యక్షులు రేగ వజ్జయ్య, బిజ్జ సత్యనారయణ, లింగాల కిరణ్ కుమార్, గ్రామ పెద్దలు తీగల సాగరరావు, ముయ్యబోయిన వెంకన్న, బిజ్జ నర్సయ్య, రేగ పాపారావు తదితరులు పాల్గొన్నారు

భూగర్భ జలాలను రక్షించుకుందాం
విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలోని గిరిజన బాలుర క్రీడా పాఠశాలలో జిల్లా భూగర్భ జల వనరుల శాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు వ్యాస రచన, చిత్ర లేఖన, ప్రదర్శన శాల, వకృత్వ పోటీలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మి నారాయణ పాల్గొని ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోని భూ కాలుష్యం నివారించాలన్నారు. పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఈనెల 29న కొత్తగూడ రైతు వేదికలో జిల్లా భూగర్భ జలవనరుల అధికారి మండల ప్రత్యేక అధికారి వి. సురేష్ బహుమతులు అందజేస్తున్నట్లు ఎంఈవో తెలిపారు. పోటీలు నిర్వహించిన గైడ్ టీచర్స్ సుధాకర్, పాషామియా, పుల్సం సాంబయ్య, కృష్ణమోహన్, గట్టు వేణు, ఆగబోయిన సాగర్, కవిత, జోగ సంపత్, సీఆర్పీ ఉపేందర్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-గార్ల:



మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తూ ఇటీవల హత్య కు గురైన గుమ్మడి మహేష్ దశ దిశ కర్మలు సోమవారం సీతంపేట గ్రామంలో నిర్వహించగా మహేష్ తల్లిదండ్రులకు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. ముందుగా ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి మహేష్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు పిడమర్తి దాస్, రాజు, కిరణ్, నరేష్, శ్రీను, ఉపేందర్, చింటూ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-గూడూరు



మండలం మచ్చర్ల లో గుండెపోటుతో మృతి చెందిన చెన్నబోయిన రాంబాబు కుటుంబానికి (1988-89) పదవ తరగతి మిత్ర బందం సోమవారం కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు ఈ సందర్భంగా మృతుడి కుమారుడు శివకు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో గుగులోత్ కృష్ణనాయక్, గడ్డల శ్రీనివాస్, గంధసిరి రవీందర్, బత్తుల రామన్న, మట్టేపల్లి వెంకన్న, రాఘవేంద్రరావు, వజ్జా సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నతమ్ములకు అండగా గంగరబోయిన రఘు
వికలాంగులకు వీల్‌చైర్ అందజేత



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

తొర్రూర్ మండలం హరిపిరాల గ్రామానికి చెందిన రామ్మూర్తి-రజిత దంపతుల సంతానం అయినా అరుణ్, అరవింద్‌లు అనే ఇద్దరు బాలులు జన్మించారు. వీరు పుట్టుకతోనే వికలాంగులు అవడంతో వారికి దిన దిన గండంగా మారి స్వతాహాగా కాలకృత్యాలు తీర్చుకోలేనీ పరిస్థితుల్లో ఉండగా మహబూబాద్ జిల్లా కురవి మండలానికి చెందిన ఇంస్టాగ్రామ్ రఘు తన చేసేటువంటి సేవలను సామాజిక మాధ్యమాలలో వీక్షించి కనీసం వారికి అవసరమైన వీల్ చైర్ కొనలేని పరిస్థితుల్లో ఉన్న ఆ కుటుంబాన్ని చూసిచలించి పోయారు. వెంటనే రఘుకు విషయం వివరించారు. రఘు స్పందించి వారికి జర్మనీలో ఉండే దాత కిషోర్ సహాయంతో వీల్ చైర్ బహుకరించారు. బాలుల తల్లిదండ్రులు వీల్ చైర్ అందించిన దాతకు రఘుకు నిండు మనసుతో కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో చింతమల్ల యాకన్న, సురేష్, అనిల్, యాకన్న, రాజేష్, గౌస్, వెంకీ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ జీవితంలో రవి సేవలు మరువలేనివి
జేఎంఎం జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



ఉద్యోగ జీవితంలో రవి చేసిన సేవలు మరవలేనివని జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ అన్నారు. సోమవారం మండలంలోని మాటేడులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వీఆర్ఏ గార రవి జ్ఞాపకార్ధ కూడికకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ వీఆర్ఏగా తొర్రూర్ మండలంలో ప్రజలకు ఎంతో సేవ చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన మరణం రెవెన్యూ శాఖలో కాకుండా మాల మహానాడు ఉద్యమానికి తీరనిలోటన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరారు. వీరివెంట సంఘ రాష్ట్ర, జిల్లా నాయకులు దాసరి ప్రకాష్, యనమల శ్రీనివాస్‌చంద, శ్రీనివాస్, మెరుగు సంజీవ, కారం ప్రశాంత్,రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.